వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 23, అక్టోబర్ 2023 16 పేజీలు

# గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**ఎమ్మెల్సీ తాతా మధు**



వెంకటాపురం(నూగూరు), ప్రభాతవార్త: మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నాడు ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు,అభ్యర్ధి తెల్లం వెంకట్రావు,ములుగు జిల్లా అద్యక్షుడు కాకులమర్రి లక్ష్మణబాబు హాజరై య్యారు..

16లో..

# కమలం ఫస్ట్ లిస్ట్ రిలీజ్

- ఓరుగల్లులో ఉమ్మడి జిల్లాలో 9మంది అభ్యర్థులు ఖరారు
- మూడు పెండింగ్
- రావు పద్మకే వరంగల్ పశ్చిమ
- తూర్పులో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు



16లో..

- కథనోత్సవంలో కమలం దండు
- నిరాశలో బిజెపి బిసి ఆశావాహులు

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ

తెలంగాణలో కాషాయం జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ఉన్న బిజెపి అదిష్టానం ఆదివారం ఎట్టకేలకు ఆదివారం మొదటి విడుత బిజెపి అభ్యర్థుల లీస్ట్ రిలీజ్ చేసింది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా మొదటి విడుతలోనే 9 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా పరకాల, నర్సంపేట, ములుగు మూడు నియోజకవర్గాలను పెండింగ్‌లో పెట్టింది. చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరంలో వరంగల్ పశ్చిమ సీటును హన్మకొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు రావు పద్మకు కేటాయించారు. అలాగే తూర్పు నియోజకవర్గ సీటును ఎర్రబెల్లి ప్రదీప్‌రావును ఖరారు చేసింది. కాగా మొదటి విడుతలో బిజెపి అదిష్టానం ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో బీసీలకు మొండి చేయి



వివరాలు 2లో..

# ఊరురా తీరొక్కపూల.. జాతర

- అతివల సందడితో పులకించిన ఊరు వాడ
- వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు
- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు..:

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి... అతివల సందడితో ఊరువాడ పులకించింది. జనగామ జిల్లాలో ఆదివారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబురాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మలతో పల్లెలన్నీ పూలవనాన్ని తలపించాయి. గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలను ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పుడమితల్లి పులకించే విధంగా ప్రకృతిని పూజించే తెలంగాణ ఆడపడుచుల తొమ్మిదిరోజుల బతుకమ్మ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆడపడుచుల కోలాటాలు, పాటలతో ఘనంగా ఆదివారం సద్దుల బతుకమ్మ సందర్భంగా పట్టణంలోని మహిళలు, యువతులు బతుకమ్మను పేర్చి బతుకమ్మకుంట, దేవాలయాలు, బాణాపురం ఏరియా, సెయింట్ మెరీస్, వెంకన్నకుంట, కురుమవాడ, గిర్నిగడ్డ, గణేష్‌వీధి, రెడ్డివాడ, శివాలయం వీధి, సాయినగర్, జయశంకర్‌నగర్, బాలాజీనగర్ శ్రీనగర్ తదితర ప్రాంతాలలోని ప్రధాన కూడళ్ల వద్దకు...

# ఎలక్షన్ విధులతో నిధులకు.. ఇబ్బందులు..!

వివరాలు 8లో..

- పనులు చేసినా నిధుల ద్రాకు ఇబ్బందులు
- ఇబ్బందులతో ఆందోళన చెందుతున్న ప్రజాప్రతినిధులు
- కలెక్టర్‌గారు స్పందించండని వేడుకుంటున్న ప్రజాప్రతినిధులు
- ఈఈ ఆఫీసులో కనీసం టోకెన్ ఇచ్చేవారు లేరని ఆవేదన

మహబూబాబాద్, వార్తప్రతినిధి

జిల్లాలోని వివిద గ్రామాలు,పల్లెలు,పట్టణాల్లో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు,సర్పంచ్‌లు,ఎంపిటీసిలు తాము లక్షల్లో తెచ్చి పెట్టి చేసిన అభివృద్ధి పనులు చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు పడ్తున్నారనేది ఓక్క ఎత్తు అయితే,ప్రస్తుతం బిల్లులు వస్తాయనుకున్న సమయంలో ఎన్నికలు రావడం,ఎన్నికల హడావుడిలో సంబందిత బిల్లులు పాస్‌చేసే అధికారులకు ఎలక్షన్ విధుల్లో వేర్వేరు చోట్ల డ్యూటీలు పడటంతో..



# కుట్ర భగ్నం

- ఏజెన్సీ అడవుల్లో ప్రవేశించి అలజడి చేస్తున్న అన్నలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో చక్రబంధంలో మూసిన చెక్‌పోస్టులు
- వారం క్రితం హన్మకొండ, రెండు రోజుల క్రితం కొత్తగూడెం, తాజాగా వాజేడు, వెంకటాపురం
- ములుగు జిల్లాలోనే మిలీషియా డివిజన్ కమిటీ సభ్యుడు పట్టుబడిన వైనం

2లో..



# ఊరు వాడన తీరొక్కపూల జాతర

మొదటి పేజీ తరువాయి :

అనంతరం మహిళలను ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పుడమితల్లి పులకించే విధంగా ప్రకృతిని పూజించే తెలంగాణ ఆడపడుచుల తొమ్మిదిరోజుల బతుకమ్మ మొదటి రోజు ఎంగిలిపూల బతు కమ్మతో మొదలై తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆడపడుచుల కోలాటాలు, పాటలతో ఘనంగా ఆదివారం సద్దుల బతుకమ్మ సందర్భంగా పట్టణంలోని మహిళలు, యువతులు బతుకమ్మను పేర్చి బతుకమ్మకుంట, దేవాల యాలు, బాణాపురం ఏరియా, సెయింట్ మెరీస్,





వెంకన్నకుంట, కురుమవాడ, గిర్నిగడ్డ, గణేష్‌వీధి, రెడ్డివాడ, శివాలయం వీధి, సాయినగర్, జయశంకర్‌నగర్, బాలాజీనగర్ శ్రీనగర్ తదితర ప్రాంతాలలోని ప్రధాన కూడళ్ల వద్దకు తీసుకవెళ్లి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కసి పువ్వేసి చందమామ అంటూ చుట్టు తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటాలు, నృత్యాలతో చిన్నాపెద్దా తేడా లేకుండా ఘనంగా పండుగ జరుపు



కున్నారు. దీంతో వాడ వాడన ఎక్కడ చూసినా పండుగ వాతా వరణం నెలకొంది. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ మొదలై రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవరజు నానబియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడోరోజు వేపకాయ బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్న ముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మను మహిళలు, యువతులు, చిన్నారులు సంతోషంగా ఆడిపాడి పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా.. అంటూ బతుక మ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళ లను ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపు చ్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా డీసీపీ సీతారాం ఆదేశాల మేరకు ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు బందోబస్తు నిర్వ హించారు. జిల్లా యంత్రాంగం, రెవెన్యూ అధి కారులు, పల్లెల్లో గ్రామసర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ సిబ్బంది సద్దుల బతుకమ్మ జరిగే ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేశారు.



**- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు..:**

జనగామ బతుకమ్మ కుంటలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆయన సతీమణి నీలిమతో కలిసి స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జనగామ నియోజకవర్గ ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభా కాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీజేపీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సైతం జనగామలోని పలు వార్డులలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ప్రజలందరికి బతుకమ్మ, దసరా పర్వదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి :

ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి తాడ్వాయి, ఏటూరునాగారం మీదుగా ఆరుగురు డీసీఎం సభ్యుల ముఠా పోలీసులకు చిక్కడం కలకలం రేపింది. ఏటూరునాగారం, వాజేడు మధ్యలో స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనం ఆగినట్లే ఆగి వేగంగా పోతుండగా పోలీసులు వెంబడించారు. పోలీసులకు పట్టుబడిన వాహనంలో టిఫిన్ బాంబు, జెలిటెన్ స్టిక్స్ భారీ ఎత్తున లభించడం పోలీ సులకు ఆందోళన కలిగిం చింది. పట్టుబడడం ఈ ప్రాంతంలో ఇది రెండవ దఫా అని తెలుస్తుంది. అదే విధంగా మావోయిస్టు మిలీషియా సభ్యుడు పట్టుబడడం కలకలం రేపింది. పోయిన నెల చివరి వారంలో ఇదే ప్రాంతంలో మిలీషియా సభ్యులు పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. హన్మకొండకు వెళ్తున్న క్రమంలో పట్టుబడ్డారు. ఇప్పుడేమో హైద్రాబాద్, ముంబాయి, నగరాల నుండి మందుగుండు సామాగ్రితో



గోదావరి దాటి ఛత్తీస్‌ఘడ్ వైపు వెళ్తుండగా పట్టుబడడం పోలీసులకు ఆశ్చర్యానికి గురి చేసింది. దీనిని బట్టి చూస్తే మిలీషియా సభ్యులు బాగానే సంచరిస్తున్నట్లుగా పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మావోయిస్టు దామోదర్ వ్యూహరచనలో భాగమేనా అనే అనుమానాలు ఇంటెలిజెన్స్ పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దామోదర్ భారీ ఎత్తున స్కెచ్ వేసినట్లు తెలుస్తుంది. ఎన్నికల సమయంలో డివిజన్ కమిటీల కార్యదర్శులతో 15 రోజుల క్రితం గోదావరి సమీపంలో గల అడవుల్లో సమావేశం నిర్వహించారు. ఈ విషయాన్ని పసిగట్టిన పోలీసులు మావోయిస్టుల మకాన్ని చుట్టుముట్టి ఎదురుకాల్పులు చేయగా ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు, దళ కమాండర్ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సంఘటన జరిగిన 48 గంటలు గడవక ముందే మిలీషియా సభ్యులు అక్కడక్కడ పోలీసులకు పట్టుబడడం తెలంగాణ ప్రాంతంలో సంచలనం కలిగిస్తుంది.



## మీ బిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి

**- వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

మీ బిడ్డగా నాకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలంటూ వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రజలను కోరారు. వేములవాడ పట్టణం తిప్పాపురం రెడ్డి కాలనీ చర్చి దగ్గర ఎన్నికల ప్రచారాన్ని ఆయన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నాలుగు సార్లు ఓడిన ప్రజల మధ్యలో ప్రజా సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని, అధికార పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థిది ఈ ప్రాంతానికి కానీ, ఇక్కడి ప్రజలతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తని, ఆయన ఇక్కడ నుంచి ఈ రోజు పోటీ చేస్తున్నాడని అన్నారు.



అందుకు తగిన రీతిలో మీరు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్పొరేట్ వక్తులు ఈ రోజు వేములవాడలో పోటీ చేయాలని వస్తున్నారే తప్ప వారికి ఇక్కడి ప్రజలు కరోనా కష్ట కాలంలో ఉన్నప్పుడు వారికి ప్రజలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మీ బిడ్డగా తనకు ఒక అవకాశం ఇచ్చి వేములవాడ నియోజక వర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, లింగంపల్లి కిరణ్, ఎన్నారెడ్డి, బైరగోని చిరంజీవి, సూగురి సుధాకర్, గుర్రం తిరుపతి తదితరులున్నారు.

## మంత్రి ప్రశాంత్ రెడ్డిని పరామర్శించిన చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి మంజూలమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల మృతి చెందగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డిలు మంత్రి ప్రశాంత్ రెడ్డి స్వగ్రామం వేల్పూర్‌కి వెళ్లి మంజూలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రశాంత్ రెడ్డిని పరామర్శించి, సానుభూతి తెలిపారు. వారి వెంట కథలాపూర్ మండల జడ్పిటిసి నాగం భూమయ్య, కథలాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గడిల గంగాప్రసాద్, మండల రైతు సమితి సభ్యులు బద్ధం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలోని అమ్మవారిని దర్శించుకొని చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



శ్రీదేవి నరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహా గౌరీ అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు దర్శించుకొని అమ్మవారితోపాటు శ్రీ రాజరాజేశ్వరీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు నియోజక వర్గ ప్రజలందరిపై ఉండి, ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో విరాజిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, కొండ కనకయ్య, ఇప్పపూల అజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నాయకులు గన్నమనేని రామారావు, తీగల వెంకటేశ్వర రావు, ముద్రకోల వెంకన్న తదితరులున్నారు.

## రాజన్నను దర్శించుకున్న కరీంనగర్ ఫస్ట్ అడిషనల్ సెషన్ జడ్జీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం కరీంనగర్ జడ్జీ శ్రీ వాణి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనంతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సంకపల్లి పవన్, పోసాని రాజులు ఉన్నారు.



# జాతీయ రహదారిపై ప్రమాదం ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

### బజ్జుతండా గ్రామంలో అలుముకున్న విషాదచాయలు





**నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు వస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన పడిపోవడంతో ఒకరు మృతిచెంది మరో ఇద్దరికి గాయాలైన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మడలం రుద్రగూడెం గ్రామ శివారు మూల మలుపు వద్ద చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం బజ్జుతండా గ్రామానికి చెందిన తేజావత్ పరమేష్, 24, తేజావత్ వెంకటేష్, తేజావత్ రాకేష్ అనే ముగ్గురు స్నేహితులు హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా వారి సొంత గ్రామమైన మండలం లోని బజ్జుతండాకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం వారి వ్యక్తిగత పనుల కోసం ఒకే ద్విచక్ర వాహనంపై ఈ ముగ్గురు జాతీయ రహదారి గుండా నల్లబెల్లి మండల కేంద్రానికి వస్తుండగా మార్గమధ్యలోని రుద్రగూడెం శివారు మూలమలుపు వద్ద ప్రమాదశవాత్తు అదుపుతప్పి జాతీయరహదారి పక్కన పడిపోవడంతో తేజావత్ పరమేష్‌కు తీవ్రగాయాలై పడిపోవ డంతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు గాయాలతో రోడ్డుపై పడటాన్ని గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందిచండంతో పాటు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. గ్రామస్తులు, పోలీసుల సహకారంతో 108 ద్వారా నర్సంపేట ఏరియా ఆసుపత్రికి శతగాత్రులను తరళించగా అప్పటికే తీవ్ర గాయాలతో పరమేష్ మృతిచెందాడని వైద్యులు తెలియజేయడంతో మిగతా ఇద్దరిని వరంగల్ ఆసుపత్రికి తరళించారు. మృతుడి తల్లి సునిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ పేర్కొన్నారు.

**బజ్జుతండాలో అలుముకున్న విషాదచాయలు..**

బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా సొంత గ్రామమైన బజ్జుతండాకు వచ్చిన ముగ్గురు యువకులు పండుగ రోజు రోడ్డు ప్రమాదంలో గాయల పాలై ఒకరు మృతిచెంది మరో ఇద్దరు గాయాలు పాలు కావడంతో బజ్జుతండా గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పండుగ రోజు ఈ సంఘటన జరగడంతో గ్రామస్తులు కన్నీటి పర్యాంతమయ్యారు.

# తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ సంబరాలు

### అంబరాన్నంటిన పూల జాతర

### ప్రకృతిన దైవంగా పూజించే పండుగ బతుకమ్మ



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఆయా కూడళ్లలో ఏర్పాటు చేసిన బతుకమ్మల వద్ద తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబ రాన్నంటాయి. తెలంగాణ సాంస్కృతిక వాం సత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ. తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజించే పండుగ బతుకమ్మ. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు రోజుకో రూపంలో బతుకమ్మను అలంకరించి ఆట పాటలతో పూలను అమ్మవారి స్వరూపంగా భావించి గౌరి దేవిని అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా స్థానిక శివాలయం, రామాలయం, సాయిబాబా ఆలయం, శ్రీ వాసకి కన్యకాపరమేశ్వరి ఆలయంప్రాంగణం వద్ద, బొడ్రాయి సెంటర్, బస్టాండ్ సెంటర్, పలు ప్రధాన కూడళ్ల వద్ద సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా మహిళలు, చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మలు సర్వాంగ సుందరరంగా పోటీలు పడుతూ పూవులను పేర్చి ఆకర్షణంగా నిలిచారు. ఆట పాటలు, నృత్యాలు, కోలాటాల నడుమ బతుకమ్మ పాటలతో మహిళలు, చిన్నారులు సందడి చేశారు. అనంతరం జంపన్న వాగులో గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మ సందర్బంగా వివిధ కమిటీల వారు విద్యుత్ దీపాలంకరణలు చేసి మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# మహిషాసురమర్దిని అవతారంలో దుర్గాదేవి





**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

స్థానిక స్టార్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గాదేవి మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భవానీ మాలాధారణ స్వాములు, భక్తులు ఊరేగింపుగా బయలుదేరి బొడ్రాయి వద్ద శివశక్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల నడుమ అర్చకులు రాధాకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి బలిహారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నూకా ప్రభాకర్, ముక్కెర భిక్షపతి, రాంగోని ప్రమోద్, గంజి రమేష్, గాడి సత్యం, సర్వ సాయి కుమార్, భవానీ మాలాధారణ స్వాములు మరియు భక్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలి



**దుగ్గొండి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలని నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని శివాజీనగర్, గుడ్డేల్లుగులపల్లి గ్రామాల్లో యూత్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి ఆదరించి గెలిపించాలన్నారు. ఈ క్యాక్రమంలో సర్పంచ్‌లు లింగంపెల్లి ఉమారవీందర్, రమ, మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, మాలగాని రామారావు, మంద ఈశ్వర్, మేకల రాజ్‌కుమార్, నాగరాజు, రమేష్, దామోదర్, తిరుపతి, అఖిల్, దయాకర్, వినయ్, కమలాకర్, కృష్ణ, కర్ణాకర్, అవినాష్, రాజు, శ్రీకాంత్, రాము, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక జీవితముతో సంపూర్ణ ఆరోగ్యం



**చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక జీవితంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పాస్టరేట్ చైర్మన్లు రెవ.ఇనుగాల సహోదర్, బాబురావులు అన్నారు. మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం కోతకాల కృతజ్ఞతార్పనల పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడు చేసినమేలుతో కృతజ్ఞత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డికెన్‌లు దీపక్, ఇమ్మానియేలు, వరంగల్ గ్రూప్ సెక్రటరి ఆకుల అశోక్, పాస్టరేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజలిజం సెక్రటరీ రవీందర్, యూత్ సెక్రటరీ గట్ల హానోక్, ట్రేజరర్ శంకేసి రంజిత్, అమ్మగారు స్వప్న, స్త్రీల మైత్రి సెక్రటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిని, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను వివిధ రకాల పువ్వులతో అలంకరించి మహిళలు పోటీపడ్డారు. ఆయా గ్రామా లలో కూడలి వద్ధ బతుకమ్మలను ఏర్పాటుచేసి ఆటపాటలతో నిర్వహించారు. మానకొండూర్ చెరువువద్దకు కరీంనగర్ నుండి మహిళలు బతుకమ్మలను తీసుకువచ్చి ఆటపాలతో వేడుకలను నిర్వహించారు. మానకొండూర్ చెరువుకట్ట వద్ధ గ్రామసర్పంచ్ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు పలు సౌకర్యాలను ఏర్పారించారు.

# బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**-పార్టీలోకి స్వాగతించిన**

**ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

**మహముత్తారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మహముత్తారం మండలం బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తూడి పుల్లారెడ్డి, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉమ్మల దుర్గయ్య, అక్కల కత్తరసాలలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని శ్రీధర్‌బాబు సాధరంగా స్వాగతించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వక్కల పడవలి, జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, రాష్ట్ర నాయకులు ఇనుకొంగ వెంకట రెడ్డి,



మహముత్తారం మాజీ సర్పంచ్, మాజీ మండల ప్రెసిడెంట్ తాటి లచ్చయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, నర్సింగాపూర్ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మహముత్తారం గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, నాయకులు నీలం రవి, తాటి పోషయ్య గౌడ్, మడప సమ్మయ్య, చకినాల రాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూబీన్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి లేని మేడారం రోడ్లు..!

**-గుంతలు పడి ప్రమాదకరంగా మారిన అంతర్గత రోడ్లు**

**-గద్దెల ముందు రోడ్ల వెడల్పుపై పట్టింపు లేనట్లేనా ..?**

**-ధ్వంసం అయిన కళ్యాణకట్టల మరమ్మత్తులపై నిర్లక్ష్యం ఎందుకో**

**-ఇంకా నాలుగు నెలలే మహాజాతర మిగిలింది**

**-మళ్ళీ జాతరపై సమీక్షా సమావేశం ఎన్నాళ్ళకో ..?**



**మేడారం, ప్రభాతవార్త :**

మహాజాతర సమీపిస్తుండడంతో అంతర్గత రోడ్లు గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. అంతర్గత రోడ్లను పట్టించుకున్న దాఖలాలే లేవంటున్నారు. పొరుగు రాష్ట్రాల నుండి వాహనాలలో ప్రతి రోజు వేలాదిమంది భక్తులు తరలి వస్తున్నారు. గుంతలు పడిన రోడ్లపై వాహనాలు నడవాలంటే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పలు దఫాలుగా గుంతల్లో వాహనాలు దిగబడి బోల్తా పడిన దాఖలాలు ఉన్నాయి. మేడారం సమీపంలోని శివరాంసాగర్ చెరువు నుండి ఆర్టీసీ వై.జంక్షన్ వరకు రోడ్డుపై గుంతలు పడి దారుణంగా ఉంది. అదేవిధంగా పస్ర నుండి నార్లాపురం మీదుగా వచ్చే భక్తులకు నార్లాపురం ఊరు శివారులో వరద తాకిడికి ఊరంతా కొట్టుకుపోయింది. సంబంధిత శాఖ అధికారులు చూసి వదిలేసి తూ .. తూ .. మంత్రంగా మొరం పోసి



వదిలివేశారు. అడపా దడపా పడిన వర్షాలకు మొరం అంతా కొట్టుకుపోయింది. అదేవిధంగా తాడ్వాయి మీదుగా మేడారం వచ్చే భక్తులకు గుంతలు పడిన రోడ్లతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇదిలా ఉండగా జంపన్నవాగు వరద తాకిడికి రెండు కళ్యాణకట్టలు కూలిపోయి రెండు నెలలు దాటింది. భక్తులు తలనీలాలు సమర్పించుకునేందుకు సౌకర్యం లేకపోవడంతో ఎండలోనే తలనీలాలు దేవతలకు సమర్పించు కుంటున్నారు. ఎండోమెంట్ అధికారులు కళ్యాణ కట్టల వైపుగా కన్నెత్తి చూసిన దాఖలాలు లేవంటున్నారు. గత నెలలో కలెక్టర్ మేడారంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా కళ్యాణకట్టను మరమ్మత్తులు చేయించాలని ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికి మరమ్మత్తు పనులే చేపట్టలేదు. మహాజాతర ఇంకా నాలుగు నెలలే మిగిలి ఉంది. ఏ శాఖ అధికారి కూడా మేడారం వైపు చూడకుండా నిర్లక్ష్య భావంతో ఉన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జాతరపై సమీక్షా సమావేశం ఎన్నాళ్ళకో అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. పూజార్లు కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. గద్దెల ముందు నుండి చిలకలగుట్ట వెళ్ళే రోడ్డు ఇరుకుగా ఉండటున్నారు. అదేవిధంగా గద్దెల వద్ద నుండి జంపన్నవాగు వరకు గల ప్రధాన రహదారి ఇదే విధంగా ఉందని జాతర సమయంలో తొక్కిసలాట జరుగుతుందన్నారు. ఈ రోడ్లను వెడల్పు చేయాలని పలు దఫాలుగా మంత్రుల దృష్టికి తెచ్చారు. అయినప్పటికి పట్టింపేలేకుండా పోయింది.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో హరిప్రియానాయక్





**గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:**

బతుకమ్మ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వరోజు ఆదివారం ప్రతిఇంటి నుండి మహిళలు బతుకమ్మను నెత్తినబూని ప్రదర్శన బయలుదేరి పాఖాల యేటి ఒడ్డున బతుకమ్మ తల్లిపిల్ల విగ్రహాల వద్దఒకచోట చేర్చి సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకల్లో ఎన్నికల పర్యటనలో భాగంగా ఇల్లందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియానాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలతో బతుకమ్మ పాటలు, కోలాట పాటలో కలిసి సంబురాలు చేశారు. బతుకమ్మను నెత్తినబూని మహిళలకు, మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ముందంజల్లో ఉంచడానికి ఎంతో కృషి చేశారు. బిఆర్ఎస్ పార్టి అభ్యర్థిగా మరోసారి ఆశీర్వదించి దీవిస్తారని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచు అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, పార్టి మండల అధ్యక్షులు, మండల నాయకులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పానుగంటి రాధాకృష్ణ, లింగాల ఉమేష్, సూత్రపు రాజు, గాజుల గణేష్, రెడ్డిమల్ల ఉమేష్, తదితరులున్నారు.



# నాపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

**-రేగులగూడెం సర్పంచ్ బూషి దేవేందర్ రెడ్డి**

**మహముత్తారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



పార్టీ మారినట్లు విష ప్రచారం అయ్యే మాటలు ఆరోపణలు అవాస్తం అని రేగులగూడెం సర్పంచ్ బూషి దేవేందర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుల అడుగుజాడల్లో నడుస్తూ వారితోనే ఎల్లప్పుడూ ఉంటానని తెలిపారు. నాపై తప్పుడు ప్రచారం నిర్వహిస్తూ, నాపై బురదజల్లే విష ప్రయోగాన్ని చేస్తున్న వారు ఇప్పటికైనా కనువిప్పు కలుగాలని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శ్రీధర్‌బాబు గెలుపే ధ్యేయంగా పని చేస్తామని, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం అయ్యేవిధంగా ముందుకు తీసుకు వెళ్తామని ఈసందర్భంగా తెలిపారు.

## దాడి కేసులో పలువురిపై కేసు నమోదు

**మహముత్తారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

జోడు సురేష్ అనే వ్యక్తిపై శనివారం రాత్రి గొడవకు వచ్చి కత్తితో దాడి చేసిన వ్యక్తి, అందుకు సహకరించిన పలువురు వ్యక్తులపై సురేష్ తండ్రి చిన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని మహముత్తారం(అదివిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ..మండలంలో అసాంఘీక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేఖమైన దాడులు, అల్లర్లకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, వారు ఎంతటి వారైన సరే ఉపేక్షించేది లేదని ఎస్ఐ సుధాకర్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**కాటారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన పలువురు సర్పంచ్ వేమునూరి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ మహిళ అధ్యక్షురాలు మంద మాధవి, మంద మల్లేష్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ఆయా విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ననమానకొండూర్‌లో బీజేపీ సంబరాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ బీజేపీ అభ్యర్థిగా ఆరెపల్లి మోహన్‌కు టికెట్ ఎంపిక పట్ల ఆదివారం మండల కేంద్రంలోని కరీంనగర్, వరంగల్ రహదారిపై బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ మానకొండూర్ బీజేపీ అభ్యర్థిగా ఆరెపల్లి మోహన్ ఎంపిక చేయడం పట్ల నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులకు మరింత ఉత్సాహం పెరిగిందన్నారు. ఆరెపల్లి మోహన్ గెలుపుకోసం కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అప్పని తిరుపతి, లక్ష్మణాచారి, రమేష్‌పటేల్, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, క్రాంతి, కత్తి ప్రభాకర్, ఆసరి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## బతుకమ్మను ఎత్తుకున్న ఎంపీపీ



**పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

పరకాల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మను పరకాల ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత ఎత్తుకున్నారు. మహిళలతో కలిసి బతుకమ్మను నెత్తిన ఎత్తుకొని, మహిళలతో కలిసి ఆడిపాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న మహిళలందరు సంతోషంగా బతుకమ్మ సంబరాలు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాఇనకి ప్రతీకగా నిలిచే బతుకమ్మ అదరిని చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, నాయకులు జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల స్వేచ్ఛకు భరోసా కల్పించడానికి పోలీసుల కవాతు

### ఏసీపీ కిషోర్‌కుమార్



**పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఎలంటి ప్రలోభాటాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అనుకూల వాతావరణం నెలకొల్పడంతో రాజీ పడబోమని పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలో ప్రధాన రహదారి మీదుగా పోచమ్మగుడి వరకు సీఆర్పిఎఫ్ జవాన్లు, పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఎన్నికల వేల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ జూపల్లి వెంకటరత్నం, ఎస్ఐలు రవీందర్, రమేష్, శివకృష్ణ, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ఉందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిలో గతంలో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసిన అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లికి చెందిన మడ్డి వెంకటేష్ గౌడ్, కందుల యువసేన సభ్యులు గాజుల ప్రశాంత్, జగన్మోహన్ రెడ్డి, గుడా నితిన్ రెడ్డి, సునీల్ రెడ్డి, నేరెళ్ల అజయ్ గౌడ్, చల్లా సిద్ధార్థ్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శంకర్, సాయి, చల్లా ప్రకాష్ రాజులు రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# పోయిరా బతుకమ్మ.. మళ్లీ రావమ్మ..

**-హనుమకొండలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**

**-వాడవాడన ఆడపడుచుల బతుకమ్మ ఆటల కోలాటాలు**

**-మహిళలతో కిక్కిరిసిన పద్మాక్షమ్మ గుట్ట, వడ్డేపెల్లి, భద్రకాళి, ఉర్సుగుట్ట చెరువులు**









**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణలో అతిప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలను చివరి రోజు ఆదివారం హన్మకొండలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమావాస్యతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు తొమ్మిది రోజులు హన్మకొండ నగరంలోని వాడవాడన దసరా ఉత్సవ కమిటీలు, కాలనీ కమిటీలు ఏర్పాటు చేసిన కూడళ్లలో మహిళలు ఆనందోత్సవాల మధ్య ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను జరుపుకొని ఆదివారం అతిపెద్ద బతుకమ్మలను పేర్చి సద్దుల బతుకమ్మలను నగరంలోని పద్మాక్షమ్మగుట్ట చిన్నవడ్డేపెల్లి చెరువు, భద్రకాళి చెరువు, ఉర్సుగుట్ట చెరువుల సమీపన గల కూడళ్లలో ఆడి బతుకమ్మ పాటలు ఆడి పాడి మహిళలంతా బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చి పోయిరా బతుకమ్మ మళ్లీ ఏడు రావమ్మ బతుకమ్మ అంటూ సాగనంపారు.

## ప్రచారం ముమ్మరం చేసి ప్రభుత్వ చీఫ్‌విప్

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:**



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వేయి స్థంబాల గుడిలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం టిఫన్ బండి దగ్గర టిఫిన్ వేసి, టిఫిన్ తిని కరపత్రాలు ఇచ్చుకుంటూ వివిధ కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ, బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్నటువంటి అభివృద్ధి పథకాలను వివరిస్తూ, విస్తృత ప్రచారం నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ చారిత్రాత్మక నగరానికి వచ్చినటువంటి కాంగ్రెస్ నాయకులు మరొకసారి బిఆర్ఎస్ పార్టీపైన కేసిఆర్ పైన అనేక అబండాలు వేస్తూ, మరొకసారి బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని పసలేని ప్రకటనలు అవాస్తవాలు పొంతనలేని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఎన్నికల షెడ్యూల్ డిక్లరేషన్ అయినప్పటి అభ్యర్థులే ప్రకటించలేని నిస్సాహాయ స్థితిలో కాంగ్రెస్, బిజెపి ఉందని అన్నారు. కాంగ్రెస్ పెట్టినటువంటి ఏ ఒక్క సభ కూడా సక్సెస్ కాలేదన్నారు. ప్రజల్లో ఆదరణ పలుకుబడి లేని నాయకులు వారంటీలు లేని ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజల్లో ముందుకు వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి జిల్లా నుంచి ఒక్కొక్క ముఖ్యమంత్రి అభ్యర్థిగా పోటి పడుతున్నారని ఎన్నికలు వచ్చినప్పుడే వారికి ఇవన్నీ గుర్తుకొస్తాయని హేళన చేశారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంభిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నారని అన్నారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం

**ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :**



నేడు ములుగు జిల్లా కేంద్రంలో నిర్మించిన బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు తెలిపారు. ఉదయం 11.30 గంటలకు పార్టీ కార్యాలయం ప్రారంభమవుతుందని, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్‌లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చిన మహిళలు**

**- ఆకట్టుకున్న యువతుల కోలాటాలు**

**- ఏర్పాట్లు చేసిన అధికారులు**



**పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

పరకాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పరకాల పశువుల సంత వద్ద తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి అద్దంపెట్టే రీతిలో సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు ఉదయాన్నే గునుగు, తంగేడు, బంతి, చామంతి ఇలా తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు. అనంతం వాకిట్లో పెట్టి బతుకమ్మ పాటలు, ఆటలు ఆడారు. పట్టణంలోని ప్రధాన కూడళిలో బతుకమ్మలను పెట్టి ఆటపాటలతో మారుమ్రోగించారు. కాగా దామెర చెరువు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేసేం దుకు పురపాలక సంఘం అన్ని ఏర్పాట్లను చేసింది. చెరువు వద్ద నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వీధి దీపాలు, చెరువులోకి వెళ్లకుండా భారీగా కట్టెలను అడ్డంగా ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ సోదా అనిత, కమీషనర్ శేశాంజన్‌స్వామి, సిబ్బంది పాల్గొని పర్యవేక్షించారు. పరకాల సిఐ జూపల్లి వెంకటరత్నం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీబందోబస్తు నిర్వహించారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరిక



**పరకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

పరకాల నియోజకవర్గం నడికూడ మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50మంది కార్యకర్తలు ఆదివారం బిజెపి హన్మకొండ పార్టీ కార్యాలయంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ బిజెపి కండువాలు కప్పి ఆహ్వానించారు. పద్మశాలి కులపెద్ద ముల్కరాజుతో పాటు ముల్క రాజేషన, ముల్క రంజిత్, తౌటం సందీప్, బూర రాకేష్ బూర నవీన్, ఎరుకల సందీప్, పెండ్లి హరికృష్ణ, ఎరుల సతీష్ పెల్లి విష్ణు, గాజ నవీన్, పెంతల నవీన్, యార ఆకేష్, ఎరుకల వినయ్, ఎరుకల విష్ణు, ఎరుకల వినయ్, ఎరుకల నితీన్, ఎరుకల ఉదయ్, కడుదుల ప్రదీప్ తదితరులు భారతీయ జనతా పార్టీలో చేరాఉ. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు నరేంద్రమోడీ సంక్షేమ పథకాలను చూసి బిజెపి పార్టీలో చేరుతున్నారని బిజెపి పార్టీలో చేరిన కార్యకర్తలు తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రతి కార్యకర్త పరకాల నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేసేందుకు ఒక సైనికుడి వలే పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, బిజెవైఎం నాయకులు ఎరుకల దివాకర్, పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో సినీ, టీవీ నటుల పూజలు

**నెక్కొండ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

దుర్గాష్టమి సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని నెక్కొండలోని స్వయంభూ గణపతి ఆలయాన్ని సినీనటీ యాకంబర్ శ్యామల కార్తీకదీపం నటుడు దుర్గానర్సింహారెడ్డి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. చల్లా గోదాములు యజమానులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, చల్లా లింగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో పూజలు నిర్వహించి స్వయంభు గణపతికి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదం స్వీకరించారు. వేద పండితులు శ్రావన్ శాస్త్రీతో పాటు చల్లా శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు స్వయంభూ గణపతి ప్రత్యేకతను దంపతులకు వివరించారు. ఆలయ పరిసరాల్లో పల్లె వాతావరణాన్ని ఆస్వాదిస్తూ ప్రకృతి రమణీయతను వీక్షించారు. గోదాముల్లో పనిచేసే సిబ్బందిని ఆప్యాయంగా పలకరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూరుగపల్లి



శ్రావణ్, శాస్త్రి, సహజల్‌యోధన్, శాస్త్రీ వరప్రసాద్‌శర్మతో పాటు ఎఫ్‌సిఐ గోడౌన్ యజమానులు చల్లా లింగారెడ్డి, తనయుడు నరేష్‌రెడ్డి, వర్షిని, చల్లా శ్రీనివాస్‌రెడ్డి తనయుడు సుభాష్‌రెడ్డి, మనోజ్ఞ, అల్లుడు రాజేందర్‌రెడ్డి, సిబ్బంది, సుదా మోహన్‌రెడ్డి, గడ్డం వెంకన్న, ఆగే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాలను గందరగోళానికి గురిచేస్తున్న పాలకులు

**నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

అమలు చేయని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని మోసం చేయడానికి పాలక పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఎంసిపిఐ (యు) ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్, ఆందోళన వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించి చిత్తైన్య పరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ ఆజాసాహెబ్, అధ్యక్షతన స్థానిక నర్సంపేట ఓంకార్ భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఉచిత సంక్షేమ పథకాల పేరు చెప్పి సీట్లు అదికారం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇదే



అభివృద్ధి అంఊట చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న పట్టించుకోని పాలకులు వివిధ రకాల పన్నుల పేరు మీద ప్రజలపై భారాలు మాత్రం వేస్తున్నారని రాష్ట్రం అప్పులకుప్పగా మారి నిరుద్యోగం పేదరికం విలయతాండవం చేస్తున్న సింటెమెంట్ పేరుతో ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బకొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిల్లో అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు అసలు స్వరూపాన్ని ప్రజలు బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. నీతి నిజాయితీ విశ్వాసంతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సామాజిక న్యాయమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తున్న బిఎల్ఎఫ్ బలపరిచిన ఎంసిపి(యు) అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారానికి పూనుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, సీనియర్ నాయకులు, నాగెల్లి కొమురయ్య, డివిజన్ నాయకులు నాగెల్లి భాస్కర్, కుమార స్వామి, రాజమౌళి, మహేష్, వీరన్న, రాజేందర్‌లతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగగిరిలో గ్రంధాలయం ప్రారంభం



**చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరిలో దొడ్డమోహన్‌రావు సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రొ.ఎర్రగట్టు స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువకులు తమ విలువైన సమయాన్ని వృదా చేయకుండా గ్రంధాలయంలో ఉన్న దినపత్రికలు, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను చదివి ఉన్నత విజ్ఞానవంతులుగా ఎదగాలని భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్ కూడా కొలంబియా యూనివర్సిటీలో గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను అన్నిటిని చదివి ప్రపంచ ప్రసిద్ధి చెందిన గ్రంధాలయ పాటకుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రైతు రమేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, సీపీఎం జిల్లా కార్యదర్శి నమినల్ల ఆ్వమి, గ్రామ ఉపసర్పంచ్ బురుగు రాజశేఖర్, ఎంపిటిసి పరకాల లక్ష్మీ రాజన్న, మాజీ సర్పంచ్ బొమ్మనపల్లి గణేష్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనివాస్, మేడబోయిన కుమారస్వామి, కడగండ్ల యాకయ్య, కనుకుల నర్సయ్య, మల్లం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

**నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు స్నేహ సంబందాలు మెరుగుపడుతాయని మాజీ ఎంపిపి బిఆర్ఎస్ మండల అద్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సారంగపాణి మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సౌజన్యంతో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 1, 2వ తేదిల్లో యువతకు క్రీడా స్పూర్తిని పెంపొందించేందుకు గాను ఆయా ఆటలకు సంబందించిన వస్తువులను రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామ పంచాయతీకి పంపించిన విషయం విధితమే అన్నారు. యువత విద్యతో పాటు ఆటలలో రాణించాలని ఆయన కోరారు. అనంతరం క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు,



మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మండల యువజన ప్రధాన కార్యదర్శి గన్నారం అఖిల్, దాసరి శ్రీకాంత్, స్థానిక ఎంపిటిసి దేవ్‌సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మంజిలాల్, సురేష్ తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో లక్ష్మి నర్సయ్య ఆదర్శప్రాయుడు

**చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

ఎలాంటి స్వార్థం లేకుండా మలివయసులో సైతం పేదలకు అండగా నిలుస్తున్న లక్ష్మీ నర్సయ్య ఆదర్శప్రాయుడని ఎస్ఐ తోట మహేందర్ అన్నారు. మండలోని తోపనగడ్డ తండా గ్రామంలో ఆదివారం సూరిపల్లి గ్రామానికి



చెందిన సామాజిక పల్లె పోతుల లక్ష్మినర్సయ్య వారి కుటుంబ సభ్యులైన పేరాల వీరనాథు, పేరాల వీరలక్ష్మి, పల్లెపోతుల అనూష, పల్లె పోతుల ప్రవీణ్‌కుమార్, పేర్లపై పేద ప్రజలకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేంద్ హాజరయ్యారు. పంపిణి అనంతరం ఎస్ఐ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు శ్రీనివాస్, వార్డు సభ్యులుపాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు



**నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

పట్టణంలోని పదో వార్డులో గల పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. నర్సంపేట పట్టణం, వార్డులోని ప్రజలందరు సుఖసంతోషాలతోటి అష్టఐశ్వర్యాలతో పాడి పంటలతో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ పదో వార్డు మహిళా బృందం వేద పండితులు నిశాంత్ శర్మచే పూజా కార్యక్రమం గనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలిమెర్ల శ్యామ్‌సుందర్, రాధిక దంపతులు, నాగిశెట్టి ప్రవీణ్, ప్రణిత, రావుల స్వరూప, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, కోల పద్మ, శ్రీరామోజు రమ్య, మామిడాల కవిత, ఆదర్‌సండే రమాదేవి, ఆవుల స్వాతి, బోళ్ల సుమ, దుసరి సంపూర్ణ, వేముల సునీత తదితరులు పాల్గొని అమ్మవారి ఆశిస్సులు తీసుకున్నారు.

## దుర్గాభవాని అలంకరణలో ప్రత్యేక పూజలు



**దుగ్గొండి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో దుర్గామాత ప్రతిష్టాపన సందర్భంగా ఆదివారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. దుర్గాభవాణి అలంకరణలో దుర్గా మాత దర్శనమిచ్చారు. భక్తులు పూజలు చేసి దేవున్ని వేడుకున్నారు. దుర్గాభవాణికి భక్తులు హోమాలు, మంగళహారతులతో పూజలు చేసి దేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారి కడివెండి శివశర్మ అశ్విత్, రేవంత్, విషాల్, అజయ్, విశ్వతేజ, వికాస్, విఙ్ణేష్, సాయి, పునిత్, ఫణీందర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని అంగడి మైదానంలో పాల్తియా సేవా ఆధ్వర్యలో ఆదివారం ట్రాన్స్‌జెండార్స్ బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణలోని మహిళలు ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. మహాళలకు తీసుపోకుండా మేము సైతం అంటూ పట్టణంలో తొలిసారిగా ట్రాన్స్ జెండర్స్ బంతిపూలు, గుమ్మడి ఆకులు గోగుపూలతో బతుకమ్మలను అలంకరించి అంగడి మైదానంలోకి తీసుకువచ్చి బతుకమ్మ ఆడారు. ట్రాన్స్ జెండార్స్ ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతుండగా పట్టణంలోని మహిళలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్స్ మామునూరి మగ్గి, సాధన, వర్షిత, కాజాల్, తరుణి పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండల వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంగిలి పువ్వుతో బతుకమ్మ వాతావరణం మొదలుకొని సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు ఆడపడుచులు ఊరు వాడ అని తేడా లేకుండా ఎన్నో రకాల పూలతో, గత రెండు మూడు రోజులుగా సేకరించిన పూలను వరుసలుగా పేర్చి బతుకమ్మని ఎంతో ఉత్సాహంగా కోలాటాలతో సాంప్రదాయ బద్ధమైన బతుకమ్మ పాటలతో చిందులు వేస్తూ జరుపుకున్నారు. బతుకమ్మ రూపంతో ఎత్తుకొని ఊరు పొలిమేర చివర్లో ఉన్న కుంటలు, చెరువులు, కాలువల గట్టున కోలాటం వేస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ కోలాహంగ గడిపి పోయిరావమ్మ అంటూ బతుకమ్మని సాయంత్రం వేళ బతుకమ్మలను సమీపంలోని వాగు నీటిలో నిమజ్జనం చేశారు. స్థానిక ఎస్ఐ ఎస్కే మస్తాన్ మాట్లాడుతూ..మండల ప్రజలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ పండుగ పురస్కరించుకున్న వేల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సురక్షితంగా సంతోషంగా బతుకమ్మ వేడుకలు ప్రశాతంగా జరిగాయని తెలిపారు. అదేవిధంగా బతుకమ్మల సందర్భంగా ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా ఎస్ఐ ఎస్కే మస్తాన్ బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందని అన్నారు. దసరా ఉత్సవాలు మరియు రావణాసురుని వదలో అందరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఆయన కోరారు. బహిరంగా ప్రదేశంలో మద్యం ఎక్కడ సేవించవద్దని అలాగే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని మరో మారు అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఉపేక్షించేది లేదని తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ అన్నారు.

## ములుగులో ఘనంగా సద్దుల బ్రతుకమ్మ

**ఊరూర పూల జాతర**

**నూతనోత్సాహంతో ఆడిన మహిళలు**

**మల్లంపల్లి, ములుగులో ఏర్పాట్లు భేష్**



**ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఇష్టమైన పండుగైన బ్రతుకమ్మన చివరి రోజున సద్దుల బ్రతుకమ్మను ములుగు జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంతో పాటు, మల్లంపల్లి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయం నుండే బ్రతుకమ్మను పేర్చడానికి రక రకాల పూలను సేకరించి, వాటికి రంగులు అద్ది బ్రతుమ్మను పేర్చారు. పిల్ల పాపలు కొత్త దుస్తులు ధరించి, ముస్తాబయ్యారు. ఇండ్లలో సాయంత్రం గౌరవమ్మ పూజను నిర్వహించి గ్రామంలోని చివరన బ్రతుకమ్మ ఆడి సంతోషమ్మ వ్యక్తం చేశారు. ములుగులో తోపుకుంట వద్ద వేలాదిగా మహిళలు తరలి వెళ్లి బ్రతుకమ్మ ఆడారు. బ్రతుకమ్మ సందర్భంగా పిల్లలు మహిళల్లో నూతనోత్సాహం కలిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## నర్సాపూర్‌లో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి



**వెంకటాపూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు బీఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. పార్టీలో చేరే వారిని జడ్పీటీసీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు రామంచ రాయమల్లు , కల్లెపు రాజయ్య, కల్లెపు మొగిలి, కల్లెపు పెద్ద మల్లయ్య, ఈర్ల ఐలయ్య, అన్నం సంతోష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కల్లెపు సుధాకర్, వార్డు మెంబర్లు పల్లెవేని రఘుపతి, బొచ్చు రాజేందర్, సీనియర్ నాయకులు ఇండ్ల రవి, రొంటాల రాజయ్య, దొడ్డి రామచందర్, అంకం లింగమూర్తి, యాట ముత్తయ్య, జోడు సదయ్య, ఆరె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో ఘనంగా సద్దుల బ్రతుకమ్మ

**ఏర్పాట్లు పర్యవేక్షించిన సర్పంచ్ గట్టు కుమార్, కార్యదర్శి ప్రసాద్**

**వెంకటాపూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో బ్రతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నారు. మేజర్ గ్రామమైన లక్ష్మీదేవిపేటలో చిన్న మోరంచ, మారేడుగొండ చెరువు సమీపంలో భారీ ఎత్తున మహిళలు హాజరై బ్రతుకమ్మ ఆడుతారు. గ్రామంలోని మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా గ్రామ సర పంచ్ గట్టు కుమార స్వామి,



పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఏర్పాట్లు చేశారు. గ్రామంలోని మహిళలు సద్దుల బ్రతుకమ్మ సందర్భంగా తీరొక్క పూలతో బ్రతుకమ్మలు పేర్చి, నూతన వస్త్రాలు ధరించి పిల్లా పాపలతో ఊరు చివరికి వెళ్లి ఆట పాటలతో బ్రతుకమ్మ ఆడుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బానోతు భాస్కర్, పీఏసీఎస్ డైరెక్టర్ చంద్రగిరి రాజయ్య, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, వార్డు మెంబర్, జాగృతి జిల్లా నాయకులు, మాజీ ఉప సర్పంచ్ అల్లం కుమార్, బిజెపి నాయకుడు కారుపోతుల దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ కాసాని శ్రీహరి, పోలం శ్రవణ్, మాజీ వార్డు సభ్యులు మడిపోజు లక్ష్మీపతి, నాయకులు కప్పల శంకర్, గాజర్ల సమ్మయ్య, గాజవేని నరేందర్ తదితరులు ఉన్నారు.

## ఆదివారం పసరలో రావణాసుర వదకు భారీ ఏర్పాట్లు

**-28ఏళ్లుగా కొనసాగుతున్న ఉత్సవం**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పసరలో నిర్వహించనున్న రావాణాసురవధ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయినట్లు రామాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ముద్దబోయిన రాము, దసరా ఉత్సవ కమిటీ చైర్మన్‌లు బుర్ర సరేందర్ గౌడ్, పులుగుజు వెంకన్న, బద్దం లింగా రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గత 28 ఏళ్లుగా దసరా సందర్భంగా రావణాసురవధ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో కళాకారులు అలరించనున్నారని, జానపద గీతాలు పాడుతూ, డ్యాన్స్‌లతో భక్తులకు వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 4వేల మంది భక్తులు హాజరవుతారని తెలిపారు. వేదిక, వీవీపీ, వీవీపీ బ్యారక్, లైటింగ్, మైకులను ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా 1996లో సాధారణ బొమ్మను తయారుచేసి, ఈ ఉత్సవాన్ని ప్రారంభించిన రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, 28వ సంవత్సరాలుగా రావణాసురవధ కార్యక్రమాన్ని, దసరా సందర్భంగా నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, సంసుత్ రాజు నాయక్, ఏకుల ధనంజయ, బుర్ర వేణు గౌడ్, బచ్చు శ్రీనివాస్, జాడి వెంకట్, దేపక కృష్ణ, ధోనీకల మల్లికార్జున గౌడ్, మండల పరుషోత్తం, మడిపల్లి శ్యామ్,పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

**మహిళల జీవితాల్లో వెలుగులు నింపే బ్రతుకమ్మ**

**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

**ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. సద్దుల బ్రతుకమ్మ సందర్భంగా ఆమె ఇంట్లో తీరొక్క పూలతో బ్రతుకమ్మ పేర్చి తన కుటుంబ సభ్యులతో కలిసి బ్రతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎంతో ఇష్టమైనది బ్రతుకమ్మ పండుగని అన్నారు. మహిళ జీవితాల్లో వెలుగులు నింపేది బ్రతుకమ్మ పండుగని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైనాక జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కవితక్క దేశంతో పాటు విదేశాల్లో ఎంతో గుర్తింపు తెచ్చిందని అన్నారు, బ్రతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళలకు బ్రతుకమ్మ చీరలను ప్రతి ఏటా పంపిణీ చేస్తారని ఆమె తెలిపారు.



## ఘనంగా కొమరం భీమ్ జయంతి

**వాజేడు ప్రభాతవార్త:** ఆదివాసీ అమరవీరుడు కొమరంభీం జయంతిని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు ఎంపీటీసీ గొంది రమణారావు, ఏఎస్పీ ములుగు డివిజన్ అధ్యక్షులు టీంగ బుచ్చయ్య, ఏటీపీ మండల అధ్యక్షులు ఇర్ప బాలాజీ, ఏఈడబ్ల్యూసీపీ ఖమ్మం జిల్లా సభ్యులు కారం గంగరాజు దొర, ఏపీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోదెబోయిన సురేష్, గోరేబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. కోమరం భీం ఆశయాలు జల్ జంగిల్ జమీన్ ఉద్యమ స్ఫూర్తితో కోమరం భీం ఆశయాలు సాధిద్దాం, ఆయన స్ఫూర్తిగా పోరాటాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు.



# కోపతాపాలుంటే గెలిపించి నిలదీయండి

## మాట ఇచ్చిన ప్రకారం మెజారిటీ ఇవ్వండి
## ఎమ్మెల్యే శంకర్‌నాయక్



*గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

తన పట్ల ఎవరికైనా కోపతాపాలుంటే ఎన్నికల్లో తనను గెలిపించి నాలుగు గోడల మధ్య నిలదీయాలని, ఇప్పుడు మాత్రం వాటన్నింటిని పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేయాలని మానుకోట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. గూడూరులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కావాలని ఎవరిని ఇబ్బంది పెట్టలేదని, తన వల్ల ఎవరు ఇబ్బంది పడ్డా, మనస్తాపం చెందిన తనను అర్థం చేసుకొని క్షమించాలని కోరారు. ఇటీవల పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న పిఎసిఎస్ చైర్మన్ లింగారెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, ఎంపిపి, జెడ్పీటీసీలు పండగ తర్వాత అందరితో కలిసి పనిచేస్తారని, ఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని అన్నారు. గతంలో మండలం నుండి తనకు ఐదు వేల మెజారిటీ ఇస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. ఎన్నికలప్పుడు వ్యక్తిగత విష యాలు ముఖ్యం కాదని, పార్టీ గెలుపు ప్రధాన మన్న విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని పార్టీ సీనియర్ల సలహాలు సూచనల మేరకే తాను ఈ ఎన్నికల్లో ముందుకు సాగుతానని, ఆ లక్ష్యంతోనే పార్టీలో సీనియర్లుగా ఉన్న మర్రి రంగారావు, పర్కాల శ్రీనివాసరెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మార్నేని వెంకన్న తదితరులను వారి వారి మండలాలకు ఇంచార్జిలుగా ఉంచడం జరుగుతున్నదన్నారు. ఏ గ్రామ నాయకులు ఆ గ్రామంలోనే ముఖ్యమని వారి నేతృత్వంలోనే పార్టీ ప్రచారం నిర్వహించి ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్‌కు మెజారిటీ ఇవ్వాలని కోరారు. పార్టీ శ్రేణుల్లో ఒక కుటుంబ సభ్యులుగా మాత్రమే తన భార్యా పిల్లలు ఎన్నికల తంతులో మండలాల్లో తిరుగుతున్నారు తప్ప ఎవరి మీద పెత్తనం చేయడానికి కాదన్న విషయాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. పండుగలు, బహిరంగ సభలు పోను పోలింగ్‌కు 35 రోజులు మాత్రమే గడువు ఉంటుందని, దీని ప్రకారం తాను ప్రతి మండలానికి ఎన్నికల ప్రచారం కొరకు ఐదు రోజుల చొప్పున మాత్రమే కెటాయించే వీలు కలుగుతున్నదన్నారు. మానుకోటలో సిఎం బహిరంగ సభ తెల్లవారి నుండి మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ప్రారంభించి బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకువెళ్లే విధంగా బూత్ లెవల్ కమిటీలు కృషి చేయాలన్నారు. పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి గ్రూపు తగాదాలు లేవని, కొన్ని సమస్యల నేపథ్యంలో కొందరు నాయకులు కార్యక్రమాలకు రాలేకపోతున్నారని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఇద్దరు మంత్రులు కూడా వారితో మాట్లాడు తున్నారని, మూడోసారి కూడా శంకర్‌నాయక్‌ను గెలిపించు కోవడానికి ఏకతాటిపై నిలిచి పని చేయాలని కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉంటే గోస పడక తప్ప దన్న విషయం పార్టీ శ్రేణులు గుర్తించా లని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో వరసగా ఎన్నికలు రాబోతు న్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని పని చేయాలని అన్నారు. ఈ విలేకరుల సమా వేశంలో పార్టీ మండల అధ్యక్ష, కార్య దర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, సంపత్‌రావు, ఆరె వీరన్న, నర్సింహనాయక్, రహీం, వెంకన్నలతో పాటు పలువురు ఆ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మ

## -ముగిసిన బతుకమ్మ పండుగ

*నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలను నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా సంబురంగా జరుపుకున్నారు. ప్రతి రోజు తీరొక్క పూజలతో ఆటపాటలతో జరుపు కున్నారు. చివరి రోజైన ఆదివారం పెద్ద బతుకమ్మను ఎంతో సంబురంగా నిర్వహించు కున్నారు. ఆయా గ్రామాల్లో మహిళలు బతు కమ్మలు పేర్చి గ్రామ శివారులో ఉన్న ప్రాంతాల్లో ఆటపాటలతో జరుపుకొని అనంతరం ఆయా



గ్రామాల్లో ఉన్న చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని అంగడి మైదానంలో బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు.

**నల్లబెల్లిలో....**

తెలంగాణ ప్రజల ఆరాధ్య పండుగ అయిన బతుకమ్మ పండుగ ఆదివారంతో అంగరంగ వైభవంగా ముగిసింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం నుండే తీరొక్క పూలను సేకరించి వాటిని బతుకమ్మగా పేర్చి భక్తి శ్రద్దలతో సద్దుల బతుకమ్మగా పూజలు నిర్వహించారు. సాయంత్రం తెలంగాణ సంస్కృతిలో భాగంగా



మహిళలు సమీప చెరువులో నిమజ్జనం చేశారు. ముందుగా బతుకమ్మలను సమీప చెరువు వద్ద ఒక్కటిగా చేసి కోలాటాలు, డప్పు చప్పుళ్ల మధ్య తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా మహిళలు పాటలుపాడారు. మొత్తానికి గత తొమ్మిది రోజులుగా జరిగిన బతుకమ్మ సంబురాలు ఆదివారంతో ముగిసాయి. కుటుంబ సభ్యులు, బందుమిత్రులతో మండలంలోని అన్ని గ్రామాలు కోలాహలంగా కనిపించాయి.

**ఖానాపురంలో....**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే సద్దుల బతుకమ్మ సంబరాలు ఖానాపురం మండలంలో అంబరాన్ని అంటాయి. ఆయా గ్రామాల్లోని మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మకు గౌరమ్మ పూజలు సమర్పించిన అనంతరం పిల్లాపాపలతో బతుకమ్మ క్రీడా మైదానాలకు చేరుకొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకలను గాను ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ వేడుకల్లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా ఆయా గ్రామాల మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహిళలు ప్రత్యేక అలంకరణలతో బతుకమ్మ ఆటస్థలాలకు చేరుకొని ఆటపాటలతో హోరెత్తించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల పాలకవర్గం పూర్తి ఏర్పాట్లు చేశారు.

**దుగ్గొండిలో....**

మండలంలోని వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయా గ్రామాల ప్రజలు బతుకమ్మ పండుగ, దసరా ఉత్సవాలకు ప్రత్యేకంగా ఏర్పాటు, ముస్తాబు చేసిన మైదానాల్లో మహిళలు నూతన





వస్త్రాలను ధరించి అందంగా పేర్చిన బతుకమ్మను ప్రత్యేక పూజలు నిర్వహించి ఆట పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం ఆయా చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే

*కురవి, అక్టోబర్22, ప్రభాతవార్త*



మండలంలోని హరిదాస్‌తండాలో ఇటీవల ధరావత్ బాలమ్మ మృతి చెందగా ఆదివారం ఎమ్మెల్యేఆమె కుటుంబాన్ని పరామ ర్శించారు. అదైర్య పడొద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారికిభరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షుడు తోటలాలయ్య, గుగులోత్ వినాయక్, రాముునాయక్, బాదావత్ రాజునాయక్ తదితరులు ఉన్నారు.

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన గండ్ర దంపతులు

*భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త*



భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రతి ఏటా మాదిరిగా ఈ రోజు దుర్గాదేవి శరన్నవరాత్రోత్స వాలను పురస్కరించుకొని అమ్మవారికి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను భూపాలపల్లి జిల్లా ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకోవాలని, అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కోరారు. గండ్ర దంపతులు సద్దుల బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కొమురంభీం జయంతి వేడుకలు

*మహబూబాబాద్, అక్టోబర్22, ప్రభాతవార్త*

ఆదివాసి పోరాట యెధుడు కొమురంభీం122వ జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. స్థానిక ఎటిగడ్డతండాలో



ఉన్న కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడుబోడ రవికుమార్ మాట్లాడుతూ.. ఎక్కడైతే నియంతృత్వం ఉంటుందో అక్కడే నిజమైన నాయకత్వంపురుడుపోసుకుంటుందన్నారు. జల్.. జంగిల్.. జమీన్ నినాదంతో దండుకట్టి పోరుబాట సాగించినవిప్లవ వీరుడు కొమురంభీం అన్నారు. ఏనాటికైనా చచ్చేదే అని బ్రతుకు కంటే చావే గొప్పదంటూ తోటివారిలో ఉద్యమస్ఫూర్తిని రగిల్చి బ్రిటిష్‌వారిపై ఎదురు తిరిగాడన్నారు. జోడేఘాట్ కేంద్రంగాకొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని నిజాం పాలకులపై గెరిల్లా పోరాటాలు చేశాడన్నారు. ఆదివాసిలహక్కుల కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించాడని కొమురంభీం ఆశయాల సాధనకై నేటి యువత ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ విధులతో నిధులకు ఇబ్బందు(లా)లు..!

మొదటి పేజి తరువాయి :

ఈఈ కార్యాలయంలో సంబందిత బిల్లులు ఇవ్వడానికి కనీసం టోకెన్ వేసె వారు లేకపోవడంతో పనులుచేశాం బిల్లులు ఏలా వస్తాయి... అప్పులోనికి ఏమి జవాబు చెప్పాలి..ఎలక్షన్‌లు అయ్యి పోయ్యే దెప్పుడు బిల్లులు వచ్చేదెప్పుడు అని బిల్లులకోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లు,ఎంపిటీసిలు తలలు పట్టుకుంటున్నారు. ఎవ్వరికి మాగోడు చెప్పుకోవాలని మదనపడ్తున్నట్లు పలువురు కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లు,ఎంపిటీసిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే... జిల్లాలోని బయ్యారం, గూడురు, నెల్లికుదురు, గార్ల, కేసముద్రం, తొర్రూరు,కొరివి సంబందించిన మండలాలకు తెలంగాణ ముఖ్య మంత్రి కేసిఆర్ ఎస్‌డిఎఫ్ నిధుల రూ.10లక్షలు అభివృద్ధి పనుల కోసం నిధులు ఇవ్వడంతో అయా మండలాల్లోని సర్పంచ్‌లు,ఎంపిటీసిలు అభివృద్ధి పనులు చేశారు,కానీ బిల్లుల కోసం తిరుగుతున్న క్రమంలో ఎన్నికలు రావడంతో జిల్లా కలెక్టర్ ఈఈ కార్యాలయంలో బిల్లులు చేసె అధికారులకు ఎన్నికల విదుల్లో ఇతరచోట్ల విధులకు ఆదేశాలు ఇవ్వడంతో ఈఈ అఫీసులో బిల్లుల ఇచ్చేవారు లేక ఇబ్బందులు పడ్తున్నామని పలువురు సర్పంచ్‌లు,ఎంపిటీసిలు ఇబ్బందులకు గురైతున్నామని ఆవేదన చెందుతున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి ముఖ్యమంత్రి ఇచ్చిన నిదులనుండి పనులు చేసిన మాకు బిల్లులు చెల్లించి,ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

# పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

**ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు**
**దేవి నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు**
**తూర్పులోని చర్చ్‌లలో ప్రత్యేక ప్రార్థనలు**
**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు, ఆడ బిడ్డలకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సద్దుల



బతు కమ్మ, దసరా పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ అంగ రంగ వైభవంగా బతుకమ్మ , దసరా వేడు కలు



నిర్వహిస్తున్నారన్నారు. దేవుళ్లను పూలతో పూజిస్తామని, కాని పూలనే దేవుళ్లగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని, ఆడబిడ్డలు కనులపండుగ, తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక ఈ బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక పూజలు**

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 26వ డివిజన్ దొర్బాలిలోని డిఎస్‌కె సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నిత్యం ప్రత్యేక పూజలు, నిత్యాన్నదానాలు, హోమాలు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం ఎమ్మెల్యే నరేందర్ శ్రీ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోష్ వారి బృందం ఏర్పాటు చేసిన మహా అన్నదానంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు.

**పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని చింతల్, లేబర్, గాంధీనగర్, పలు ప్రాంతాల్లోని ప్రసిద్ధి గాంచిన ప్రార్థన మందిరాల్లో సంఘ కాపరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే నరేందర్ పాల్గొ న్నారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటరుల, మాజీ కార్పొ రేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌ఛార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఉత్సాహంగా ఆడిపాడిన మహిళా మణులు**
**సంస్కార భారతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని దేశాయి పేటలోని చిన్నవడ్డేపల్లి చెరువు, తోట మైదానం, కోట చెరువు, ఉర్సు చెరువు, డివిజన్ల వారీగా పెద్దఎత్తున యువతులు, మహిళలు, పిల్లలతో కలిసి కోలాటాలు ఆడుతూ తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పాటల మధ్య ఎంతో ఉత్సాహంగా ఆడిపాడి అలరించారు. ఆదివారం జరిగిన పెద్ద బతుకమ్మ సంబరాల్లో భాగంగా సంస్కార భారతి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండెల మోహన్‌రావు ఆధ్వర్యంలో జెమిని థియెటర్ ఎదురుగా బతుకమ్మ అలంకరణ వేదిక ద్వారా ప్రతి సంవత్సరం ఉత్తమ బతుకమ్మ అలంకరణ బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించి విజేతకు డాక్టర్ పందిల మోహన్‌రావు చేతుల మీదుగా బహమతులు అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావు పండుగ విశిష్టతను తెలియజేశారు.



తెలంగాణ ఆడపడుచులంతా జరుపుకునే గొప్ప వేడుక అని, బంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ అన్నారు. ఇదఓ పూల



పండుగ అని, ప్రకృతిలో పూచే పూలనే దేవతగా కొలిచే పండుగ లన్నారు. గౌరిదేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధించి పూజించి గౌరమ్మను గంగమ్మ సరసన చేర్చే అపురూపమైన రోజు సద్దుల బతుకమ్మ అన్నారు. నేటి యువత పాశ్చాత్య నాగరికత వైపు ఆకర్షించబడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మన నాగరికత ఇదీ అని చాటి చెప్పేందుకు తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే అపురూపమైన పండుగ అని తెలంగాణ సాంప్రదాయాలను అందరికీ గుర్తు చేశారు.

## బీఆర్ఎస్‌లో చేరిన జగ్యాతండా వాసులు

రాయపర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండలలోని కేశవపురం గ్రామంలోని జగ్యాతండాకు చెందిన చెందిన భూక్యవెంకన్న, భూక్య దస్సు, సంక్రు సీతారం హరిలాల్, రవి, 20 మంది తండావాసులు ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్ల దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, ఎంపిటీసీలు అనిల్‌రెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ చిలుకల ఎల్లమ్మ, యాకయ్య, మండల నాయకులు, ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, పున్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బతుకమ్మ వేడుకలు

**హాజరైన డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**

ఐనవోలు,ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతికి నిదర్శమైన బతుకమ్మ పండుగ వేడుకలు మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మహిళలకు మహోన్నతమైన పండుగ సద్దుల బతుకమ్మ బొడ్డెమ్మతో ప్రారంభమై ఏంగిలి పూల బతుకమ్మగా తొమ్మిది రోజుల పాటు తంగేడు,గునుగు వివిధ రకాల పూవ్వులతో బతుకమ్మను పేర్చి మహిళలు ఏనిమిది రోజుల పాటు ఆడి చివరి తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా ఆడి పాడటం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రంతో పాటుగ్రామ గ్రామాన సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఆట స్థలాల్లో రంగురంగుల విద్యుత్ కాంతులతో ఆలంకరణ ఏర్పాటు చేయగా మహిళలు బతుకమ్మను తీరొక్క పూలతో తయారు చేసి సాయంత్రం 5గంటలకు చెరువు వద్దకు చేరుకుని బతుకమ్మ పాటలకు ఆనందోత్సవాలతో ఆడిపాడారు.అనంతరం గంగమ్మ ఓడిలోకి గౌరమ్మను సాగనంపారు.ఐనవోలులో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరై మహిళలకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు,నాయకులు, ఉన్నారు



# వరంగల్ వార్త

## నగరంలో పోలీసు బలగాల ప్లాగ్‌మార్చ్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి భారీ, వరంగల్ ఏసిపి బోనాల కిషన్ నేతృత్వంలో బిఎస్ఎఫ్ ప్రత్యేక బృందాలతో పాటు మట్టెవాడ ఇన్స్‌స్ట్రక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు ఇంతె జర్గంజ్ ఇన్స్‌పెక్టర్ ముష్కశ్రీనివాస్, ఎస్ఐలు, పోలీసు బలగాలతో కలిసి ఆదివారం ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిడబ్ల్యుఎంసి కార్యాలయం నుండి జెమిని థియెటర్ సెంటర్, పాపాయిపేట, చమన్ పోస్ట్ ఆఫీసు మీదుగా మండి బజార్, పోచమ్మ మైదాన్ జంక్షన్ ఎంజిఎం జంక్షన్ వరకు ప్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



రాయపర్తి మండలం ఈనాడు రిపోర్టర్ మచ్చ రాజు తల్లి మచ్చ పద్మ ఆదివారం అనారోగ్యంతో మరణించగా వారి ప్రార్థీవ దేహానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, మండల అభివృద్ధి కమిటి చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, ఉపాధ్యక్షుడు గబ్బెట బుబు, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి బిల్లా రాధిక, సుభాష్‌రెడ్డి, ఐత రాంచందర్, మండల నాయకులు పోగులకొండ వేణు, మచ్చ సత్యం, ఉబ్బని సింహాద్రి పాల్గొన్నారు.

## గంగమ్మ ఓడిలోకి చేరిన గౌరమ్మ

సంగెం,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాల కాలం ను ండి వస్తున్న మహిళలకు మహోన్నతమైన పండుగ సద్దుల బతుకమ్మ బొడ్డెమ్మతో ప్రారంభమై ఏంగిలి పూల బతుకమ్మగా తొమ్మిది రోజుల పాటు తంగేడు,గునుగు వివిధ రకాల పూవ్వులతో బతుకమ్మను పేర్చి అందులోనూ పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి ఏనిమిది రోజుల పాటు ఆడుతూచివరి తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా నిర్వహిస్తున్న నేపథ్యంలో సంగెం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఆట స్థలాల్లోరంగురంగుల విద్యుత్ కాంతుల్లో దేద్వీప్యమనంగా ఏర్పాటు చేశారు.సాయంత్రం 5గంటలకు మహిళలు ముస్తాబై ఆట స్థలాలకు చేరుకుని రాత్రి తొమ్మిది గంటల వరకుఆనందోత్సవాలతో అత్యంత వైభోపేతంగా ఆడి పాడారు. గంగమ్మ ఓడిలోకి గౌరమ్మను సాగనంపారు.కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీపీ,సర్పంచ్‌లు,ఎంపీటీలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## జనగామ బీజేపీ టికెట్‌పై కార్యకర్తల రహస్య సమావేశం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి పేరు ప్రస్తావన రావడంతో నైరాశ్యానికి గురైన బీజేపీ కార్యకర్తలు ఆదివారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు, బీసీసంఘాలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకుని బేజాడి బీరప్ప అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్టానం మరోసారి పునరాలోచించాలని కార్యకర్తల అభిష్టానానికి, నాయకుల మాటకు విలువనిచ్చి బేజాడి బీరప్పను అభ్యర్థిగా ప్రకటించాలని అధిష్టానానికి విజ్ఞప్తిచేశారు. పార్టీ అభివృద్ధికోసం క్షేత్రస్థాయిలో బేజాడి బీరప్ప సేవలు జనగామ ప్రజానీకానికి తెలుసునని, కేవలం లాబీయింగుల ద్వారా కేవలం టికెట్ తెచ్చుకున్న దశమంత్‌రెడ్డికి కనీసం గ్రామాల పేర్లు, కార్యకర్తలు కూడా తెలువదని ఆరోపించారు. ఎట్టిపరిస్థితుల్లోకూడా ఆయన అభ్యర్థిత్వాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని బీజేపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. త్వరలోనే తమ కార్యాచరణ ప్రకటిస్తామని, అవసరమైతే రాష్ట్రపార్టీ దృష్టికి కూడా ఈ విషయంపై కలుస్తామని కరాకండిగా చెబుతున్నారు. సమావేశంలో వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా లేగ రామ్మోహన్‌రెడ్డి

*దేవరుప్పుల, అక్టోబరు 22 ప్రభాతవార్త :*



బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా లేగ రాంమోహన్‌రెడ్డిని ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు బాగాల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా దేవరుప్పుల వాస్తవ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డికి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు రాష్ట్రపార్టీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది చింత సృజన్‌కుమార్, మండలప్రధాన కార్యదర్శి కాసాని సత్తయ్య, ఉప్పలయ్య, రాజోజు నరసింహాచారి, గోలి ఉప్పల్‌రెడ్డి, బస్వ భాస్కర్, గుంటి అజయ్, కుసుమ భాస్కర్, దొడ్డిరమేష్, దండురాజు, ఉదయ్, పన్నీరు రాజు, సింహాద్రి గౌడ్, సోమన్న, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు

*జఫర్‌గడ్, అక్టోబరు 22 ప్రభాతవార్త :*



మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగను రంగురంగులు గల తీరొక్క పూలతో పచ్చని అలుకుల మధ్య పువ్వులతో బతుకమ్మ పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ పండుగ పురస్కరించుకుని అన్ని గ్రామాల్లో గల చెరువులు పసుపుకుంకుమలతో కొలిచే గౌరమ్మ బతుకమ్మ పండుగ అని ఆడపడుచు సంతోషాలతో గ్రామాలలో ఆట పాటలతో డీజే పాటలు కోలాటాలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు అన్ని గ్రామాల్లో బందోబస్తు నిర్వహించారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*తరిగొప్పుల, అక్టోబరు 22 ప్రభాతవార్త :*



తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా తరిగొప్పుల మండలకేంద్రంలోని అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం మిన్నంటాయి. మహిళలు తంగేడు, గునుగు,బంతి వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను తయారుచేశారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని హనుమాన్‌దేవాలయం, పోచమ్మ దేవాలయం, మార్కండేయ దేవాలయం ప్రధాన కూడలిలో బతుకమ్మలను పెట్టి ఆడబిడ్డల ఆటపాటలతో ఉయ్యాల డీజే పాటలతో బతుకమ్మ ఆడారు. బతుకమ్మ ఆడిన అనంతరం స్థానిక పెద్దచెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేసి ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాగా, బతుకమ్మ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పండుగను పురస్కరించుకుని చెరువులు, కుంటల వద్ద గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో లైట్లను ఏర్పాటు చేశారు.

## బీఆర్‌ఎస్‌ను ఓడించేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలి

*జఫర్‌గడ్, అక్టోబరు 22 ప్రభాతవార్త :*



రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ఉద్యోగ కార్మికుల అసంఘటిత రంగ కార్మికుల ప్రస్తావనే లేకపోవడం సిగ్గుచేటని, బీఆర్‌ఎస్‌ను ఓడించేందుకు కార్మికవర్గం సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరని, ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని బీఆర్‌ఎస్‌కు ఓటమి భయంతోనే మోసపూరిత హామీలు ఇస్తున్నట్లు కనబడుతుందన్నారు. గత ఎన్నికల్లో దళితులకు మూడు ఎకరాల భూమి ఇంటికో ఉద్యోగం డబుల్ బెడ్‌రూం స్కీం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ ఇలాంటి వాగ్దానాలన్నీ అటకెక్కాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికవర్గం బీఆర్‌ఎస్‌ను బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కాట సుధాకర్, ఇల్లందుల భారతలక్ష్మీ, కాట కవిత, ఆకోజు లక్ష్మణచారి, రజిత, శోభ, రాజమ్మ పాల్గొన్నారు.

## పల్లాను అధిక మెజార్టీతో గెలిపిస్తాం

*బచ్చన్నపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త :*



జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని తమ్మడపల్లి బీఆర్‌ఎస్ నాయకులు చింతల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు అన్నారు. ఆదివారం తమ్మడపల్లి గ్రామానికిచెందిన బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు ముక్కెర తిరుపతిరెడ్డి ముఖ్య అనుచరుడు మేకల రమేష్ రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి మరనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను చూసి ఎంతోమంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మట్టిరాజు, జేరిపోతుల మధు, దొమ్మాట మల్లేశం, ఆకుల శ్రీనివాస్, దాసరి సిద్దారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

*చిల్పూర్, అక్టోబరు 22 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలంలో తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ రంగురంగు పువ్వులతో పచ్చని అలుకులతో తీరొక్క పువ్వుతో కొలిచే ఆడబిడ్డల బతుకమ్మపండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రధాన చెరువు దగ్గరలో, వాడవాడన బతుకమ్మలను ఒక్కచోట పెట్టి కోలాటాలు, పాటలతో మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేసి ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాగా, బతుకమ్మ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## మండల ప్రజలు దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*బచ్చన్నపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండల ప్రజలు సద్దుల బతుకమ్మతోపాటు దసరావేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని బచ్చన్నపేట ఎస్ఐ కె.సతీష్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళలు జాగ్రత్తగా ఉండాలని, యువకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, పండుగను సంతోషంగా జరుపుకోవాలని, చట్టరిత్యా ఎవరైనా అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియచేశారు.

## జానమ్మ మృతిపట్ల నివాళులర్పించిన పెద్దికృష్ణమూర్తి

*దేవరుప్పుల, అక్టోబరు 22 ప్రభాతవార్త :*

మండలంలోని కడవెండి గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు పెద్దిశ్రీను తల్లి జానమ్మ మృతిచెందగా ఆమె భౌతికకాయాన్ని మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థికసాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ద్యావర అనిల్, రెడ్డిరాజుల రమేష్, గనుపాక ప్రదీప్, మాచర్లసురేష్, కడవెండి గ్రామపార్టీ అధ్యక్షులు చెన్నూరి రాంబాబు, మాసంపల్లి మహేందర్, ఐలయ్య, సోమనర్సయ్య, అంజయ్య, మల్లాజీ, భాస్కర్, అశోక్, కొమురాజి, రమేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి సద్దుల బతుకమ్మ

గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయలకు అద్దం పట్టె బతుకమ్మ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయితీల సర్పంచ్ ఆద్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ సంబరాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి 9వ రోజైన (దుర్గాష్టమి) సద్దుల బతుకమ్మ వేడుకలలో మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, కార్యదర్శి కుమారస్వామి, పాలక మండల సభ్యులు, పంచాయితీ సిబ్బంది, నాయకులు బతుకమ్మల నిమజ్జన కార్యక్రమంలో ప్రదర్శనలో పాల్గొన్నారు. ఘనంగా జరుపుకునేందుకు తెల్లవారు జామూనే ఆడ,మగ పిల్లలు పెద్దవారు లేచి ఇంటింటి అన్వేషణతో పాటు అడవిలో ఈకాలంలో అరుదుగా పూసే తంగేడు, గూనుగుపూలు, గుమ్మడిపూలు, సీతమ్మజడపూలు, మందార, బీరపూలు, గోరంటపూలు, రుద్రాక్షపూలు, టేకుపూలు, తీరొక్క పూలు సేకరించి పోటీపడుతు భారిగా అలంకరించి పసుపుతో గౌరమ్మను తయారు చేసి సేకరించిన పూలతో వైభవంగా సద్దుల బతుకమ్మను పేర్చడం తెలంగాణ బతుకమ్మ సంస్కృతి, సంప్రదాయాలను తూచా తప్పకుండా పాటిస్తు భవిష య్త్ తరాలకు అందించడం ఎంతో గౌరవం ఉందని వారు అన్నారు. బతుకమ్మను ప్రతి ఇంటి నుండి



ఆడపిల్లలు, మహిళలు నెత్తిన మోస్తు పురవీధుల గుండా బయలుదేరగా, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పాలకమండలి సభ్యులు పంచాయితీ ఆద్వర్యంలో బతుకమ్మలను డీజే బతుకమ్మ పాటలు, బ్యాండు మేళాల మద్య బొడ్రాయమ్మ తల్లిని ధరించుకొని అటు నుండి ప్రతి యేటా ఆడుకొనే పాఖాల ఏటి ఒడ్డున బతుకమ్మ తల్లి బిడ్డల విగ్రహం వద్దకు చేరుకొని వివిధ పార్టీల నాయకులతో కలిసి బతుకమ్మ ఆటలను కార్యక్రమాన్ని ప్రారంభించారు. బతుకమ్మల చుట్టు మహిళలు నిలబడి చప్పట్లు కొడుతు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు మాతల్లి బతుకమ్మ ఉయ్యాలో అంటు డిజే పాటలు, ఆటలు, కోలాలటాలు వేస్తు సంబరంగా ఆడారు. అనంతరం పసుపుతో చేసిన గౌరమ్మకు భక్తిగా పూజలు చేసి తయారు చేసిన తీపి వంటకాలను నైవేద్యంగా ఆరగింపచేసి ఇచ్చుకున్నావమ్మా వాయినం, పుచ్చుకోవమ్మా వాయినం అంటు పోయి రావమ్మ గౌరమ్మ అంటు పాఖాల ఏటిలో నిమజ్జనంగా బతుకమ్మను గంగమ్మ ఒడిలోకి సాగనపంపారు. అనంతరం అందంగా పేర్చిన బతుకమ్మలలో ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి కందునూరి సుజాతకు ప్రధమ బహుమతిగా, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను సంబందిత మహిళలకు పంచాయితీ ఆద్వర్యంలో బహుమతులను అందజేశారు. సర్పంచ్, ఎస్సైలు బతుకమ్మల విశిష్టత గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు బాణోత్ లావణ్య, వట్టంజానకీరాణి, మోతిలాల్, జ్యోతి, శంకర్, భారతి, భూక్యబుజ్జి, ఎన్.జ్యోతి, ప్రవళిక, బాబురావు, తారాబాయి, రాంబాయి, రుక్మిణి, సక్రు, ఎంపిటిసిలు గుండెబోయిన నాగమణి, పసుపులేటి సుజాత, మంజుల, సుగుణాదేవి, ఆలోత్ పరేంగన్, ఉపసర్పంచ్ ఉమామహేశ్వరరావు, టిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పానుగంటి రాధాకృష్ణ, గార్ల, సీతంపేట గ్రామ టిఆర్ఎస్ నాయకులు, ఎస్సై బాణోత్ వెంకన్న బందోబస్తు నిర్వహించి పర్యవేక్షించారు. వార్డుసభ్యులు శ్రీనివాస్, ఆయా పంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది కిషోర్, కలీం, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# అత్యంత ఉత్సాహంతో సద్దుల బతుకమ్మ సంబరాలు







మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 22 :

మణుగూరు మండలంలో సద్దుల బతుకమ్మ సంబురాలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో... శ్రీగౌరి నీ పూజ ఉయ్యాలో... చేయబోతినమ్మ ఉయ్యాలో... కపాడుమమ్మేలు ఉయ్యాలో... శంకరా పార్వతి ఉయ్యాలో... శాంభవీ రాణివే ఉయ్యాలో... తల్లీ నిన్నే పుదు ఉయ్యాలో... ధ్యానించేదమ్మ ఉయ్యాలో... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు సద్దుల బతుకమ్మ సంబురాలు ఆనందోత్సావాల నడుమ జరుపుకున్నారు. పక్కనే ఉన్న చెరువులు, కుంటల్లో బతుకమ్మల నిమజ్జనం నిర్వహించారు. మణుగూరు మండలంలోని పీవీ కాలనీ, సమితి సింగారం, పగిడేరు, రామానుజవరంతోపాటు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లో మహిళలు అందమైన బతుకమ్మలతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను ఎత్తుకొని వచ్చి ఆయా ప్రాంతాల్లో ఒక్క చోట పెట్టి మహిళలు ఆడిపాడారు. ఆప్యాయత, అనురాగాల నడుమ బతుకమ్మలను చెరువు, కుంటలు, వాగుల్లో వదిలి పెట్టారు. అనంతరం ఒకరికొకరు తులసి ఆకులు, వక్కలు, సత్తుపిండి, బెల్లంతో కలిపిన మొక్కజొన్న పిండి ఇచ్చిపుచ్చుకున్నారు.

# బాలరాముని దర్శించి తరించిన భక్తజనం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త:

అయోధ్యలో నిర్మితమవు న్న రామ మందిరం ఆవరణంలో సరయు నది తీరం వద్ద నిర్మించనున్న ఉపాలయాలలో ప్రతిష్ట చేయనున్న బాలరాముని ప్రతిమ ఆదివారం భద్రాచలం శ్రీనృసింహా సేవా వాహిని సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక రథంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆలుగడ్డకు చెందిన దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు భార్గవ్ పిక్చర్స్ వారు తయారుచేసిన బాలరాముడి విగ్రహం అయోధ్యలోని సరయు నది తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ట కానున్నది. అయోధ్య బాలరాముడి విగ్రహాన్ని దర్శించుకునేందుకు నృసింహా సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. ఆయోధ్య ఆథారిటీ వారు నిర్ణయించిన సరియు నదీ తీరంలో ఒక ప్రాంతంలో ప్రతిష్ట కానున్న బాలరాముణ్ణి దక్షిణ అయోధ్యగా విరాజల్లుతున్న భద్రాద్రి దివ్య క్షేత్రానికి వచ్చి భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించాలని ఆ అదృష్టం ప్రతి ఒక్క రామభక్తునికి దక్కాలని అన్నారు. భద్రాద్రి దివ్య క్షేత్రానికి తీసుకువచ్చినట్లు తెలియజేశారు. ఆళ్ళగడ్డ నుండి బయలు దేరి గుంటూరు, రామనామక్షేత్రం, అంగళకుదురు, వాసదాస స్వామి ఆశ్రమం మీదుగా శ్రీసీతారామ చంద్రస్వామి వారి దివ్యక్షేత్రమైన భద్రాచలం చేరుకున్న స్వామి వారు ఇక్కడ భక్తుల దర్శనానంతరం హైద్రాబాద్ మీదుగా అయోధ్య చేరనున్నట్లు కృష్ణచైతన్య తెలియజేశారు. స్వామివారికి అంగరంగ వైభవంగా స్వాగతం పలికి దర్శించుకున్నారు.

పాలకుర్తి వార్త

# వీరభద్రస్వామి ఆలయంలో చండీహోమం

కురవి, అక్టోబర్22, ప్రభాతవార్త



భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం చండీహోమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గణపతి పూజ, పుణ్యహవచనం, చండీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, రమేష్‌శర్మ, విగ్నేష్, దోసకంటి విజయ్‌కుమార్,శ్రీనివాస్, పుణ్యమూర్తి, తేజశర్మ, దేవరపల్లి శివుడు, అభిలాష్, విజయ్, ఆలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు. కాగా వరంగల్‌కు చెందిన శీలం చంద్రశేఖర్-చంద్రకళ దంపతులు వీరభద్రస్వామి ఆలయానికి రూ.65వేలవిలువైన ఇత్తడి హోమ కూడలిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ పాల్గొనిప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

# కొమురంభీం స్పూర్తితో పోరాడాలి

మహబూబాబాద్, అక్టోబర్22, ప్రభాతవార్త



కొమురంభీం స్పూర్తితో గిరిజనుల హక్కుల సాధనకై పోరాడాలని గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. కొమురంభీం జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈనంతరం కిషన్‌నాయక్ మాట్లాడుతూ..కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆదివాసి గిరిజన హక్కులు, చట్టాలైన అటవీ హక్కుల చట్టం-2006,పిసా చట్టం 1996లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. పాలకవర్గాలు చట్టాలను అమలుచేసి అట్టడుగున ఉన్న ఆదివాసి గిరిజనులను చైతన్యం చేయాల్సింది పోయి అడవి నుండి గెంటేసే పరిస్థితులను పాలకవర్గాలు చేపట్టడం బాధాకరం అన్నారు. జల్.. జంగిల్.. జమీన్ నినాదంతో గూడాలను ఏకం చేసి ఆదివాసి గిరిజనులకు లక్షల ఎకరాలు పంపిణీ చేసిన ఘనత కొమురంభీంకే దక్కుతుందన్నారు. అటవీ సంపదతను పాలకవర్గాలు కార్పోరేట్ సంస్థలకు అప్పగించడానికి కుట్రలు పన్నుతున్నాయని కుట్రలను తిప్పికొట్టాలన్నారు. దుడ్డెల రామ్మూర్తి,వాసం ఆనంద్, వట్టం భాగ్యమ్మ, పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.




# కాళేశ్వరం ప్రాజెక్టు ఒక స్కామేశ్వరం

## మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్‌ను సందర్శించిన వైఎస్సార్‌టీపీ బృందం

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త అక్టోబర్22

కాళేశ్వరం ప్రాజెక్టు ఒక స్కామేశ్వరం అని ఈ ప్రాజెక్టుపై కాగ్ విచారణ చేపట్టాలని వైఎస్సార్ టీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ డిమాండ్ చేశారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ బృందం కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మీ బ్యారేజీ, మేడిగడ్డ ప్రాజెక్టులను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అప్పం కిషన్ మాట్లాడుతూ లక్ష్మి బ్యారేజ్ అంతరాష్ట్ర వంతెన ఒక్క సారిగా కుంగిపోవటం ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారని, బీ బ్లాక్‌లోని 18, 19, 20, 21 పిల్లర్స్ వద్ద వంతెన కుంగటంతో ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని అన్నారు. కేసీఆర్ హయాంలో భారీ అవినీతితో కట్టిన ప్రాజెక్టులలో కాళేశ్వరం ఒకటని అన్నారు. ఈ విషయంలో సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతికుమార్, జనగామ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, నాయకులు మహ్మద్ ఇబ్రహీం, గోవింద్‌నాయక్, గంగాధర్, శ్రీనివాస్, ప్రవీన్, సంపత్, నవీన్, నరేందర్ పాల్గొన్నారు.



## కొమురం భీం వర్ధంతిని జయప్రదం చేయాలి

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త అక్టోబర్22



ఈనెల 29న జరిగే కొమురం భీం 83వ వర్ధంతిని సభను జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలోని శ్రామిక భవనంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఆదివాసి కవులు, కళాకారులు, మేధావులు, యువజనులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు అసోదుల కుమార్, కావుల విజయ్, కోరం రమేష్ పాల్గొన్నారు.

## భూపాలపల్లి బీజేపి అభ్యర్థిగా కీర్తిరెడ్డి

### మొదటి జాబితాలో కీర్తిరెడ్డికి అవకాశం

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త అక్టోబర్22



భారతీయ జనతా పార్టీ ఆదివారం విడుదల చేసిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో భూపాలపల్లి నియోజక వర్గం నుండి చందుపట్ల కీర్తిరెడ్డికి సీటు కేటాయించారు. బీజేపి అధిష్టానం అభ్యర్థుల ఎంపిక విషయంలో జాప్యం చేసినప్పటికి తొలి జాబితాను ఆదివారం 52 మందితో విడుదల చేసింది. అందులో భూపాలపల్లి నియోజక వర్గం నుండి పోటీ చేసేందుకు కీర్తిరెడ్డికి అవకాశం కల్పించారు. ఇప్పటికే బీజేపీ భరోసా యాత్ర పేరుతో మూడు రోజుల నుండి నియోజక వర్గంలోని చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, శాయంపేట, గణపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. అధిష్టానం తొలి జాబితాలో కీర్తిరెడ్డి పేరును భూపాలపల్లి నియోజక వర్గంకు ప్రతిపాదించటం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలకు చెందిన నాయకులు హర్షం వక్తం చేస్తున్నారు.

## పట్టణంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

### అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త అక్టోబర్22

రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు ఆదివారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని కేటికే 5వ గని ఆర్చి నుండి బాంబులగడ్డ వరకు సాయుధ బలగాలు, సివిల్ పోలీసులు భూపాలపల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్, కవాతు చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.



## వినూత్న రీతిలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు వినూత్న రీతిలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా స్థానిక మిల్లు సెంటర్‌లో పినపాక నియోజకవర్గం ప్రచార కర్త షాపిర్ బాష కరపత్రం అందించారు. బీఆర్ఎస్ పార్టీని కార్లు గుర్తుకి ఓటు వేసి రేగా కాంతారావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల ప్రభాతవార్త:

మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు అన్నదానం ప్రతి ఆదివారం అన్నదానం 101 వారం కార్యక్రమంలో భాగంగా కుక్కల శ్రీనివాస చక్రవర్తి వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె, అల్లుడైన లిఖిత, సత్యేంద్ర కుమార్ దంపతులు రూ.4వేల వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు చర్ల గాంధీ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. ఈ విధమైన అన్నదానాలలో తమ తమ శుభ కార్యాలను ఈ పేదవారి దీవెనలతో జరుపుకోవాలని చైర్మన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డి రమణరావు, సూరిబాబు, పరిటాల రమణ, జవ్వాది సతీష్, బొక్క శ్రీనివాసరావు, మర్ల ప్రసాద్, దొడ్డ ప్రభుదాస్, కొమారి శ్రీను, గొమ్ముగూడెం చారి, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## అభినందన సభలో తాతోలు దుర్గాచారికి ఘన సత్కారం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



ప్రజా జీవన పయనంలో ఆర్టీసీ సేవలు అమోఘమైనవని, అట్టి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో కండక్టర్‌గా సుదీర్ఘ కాలం విధులు నిర్వహించిన తాతోలు దుర్గాచారి ఏడీసీగా పదోన్నతి పొందిన సందర్భంగా ప్రమీలా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి భద్రాచలం వారు ఆదివారం ఘనంగా సత్కరించారు. సోంపాక సీత అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ వంగర రామారావు మాట్లాడుతూ.. తాతోలు దుర్గాచారి కండక్టర్‌గా సేవలందించి, ఏడీసీగా పదోన్నతి పొందడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రవృత్తిగా సాహిత్యసేవలో కవిగా సమాజంలో గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. ప్రధాన వక్తగా హైదరాబాద్ నుంచి విచ్చేసిన ప్రముఖ పద్య కవి డాక్టర్ రాధశ్రీ తెలుగు భాషకే సొత్తు అయిన పద్యం తరతరాల తెలుగు వాడి వైభవం అంటూ సభలో పాల్గొన్న అందరిపైన ఆసువుగా పద్య ధారణ చేయడం సభికులందరినీ ఆకట్టుకుంది. సంస్థ బాధ్యులుగా దుర్గాచారి కుమార్తెలు అనూష, నీహారిక, వెంకట సాయిలు నిర్వహించారు. అనంతరం జరిగిన కవి గాయక సమ్మేళనంలో మిరియాల శివ, కె.నాగలక్ష్మి, కె.కనకదుర్గ, వై.బాల సతీష్‌కుమార్, ఉమా తదితరులు కవితాగానాలతో సభను అలరించి, సత్కరించారు. చివరగా కవి గాయకులను సన్మానించారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మోరంపల్లి బంజర్ గ్రామంకు చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఆ గ్రామానికి చెందిన శనగా జ్వలితకు పై చదువుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. జ్వలిత నేరుపేద కావడం వలన ఆమె తండి శనగ ముత్తయ్య ఆటో నడుపుతూ, తల్లి రోజు కూలీ పని చేస్తూ వారికి వచ్చే చాలి చాలని సంపాదనతో జ్వలితను బి.కామ్(సీఏ) మొదటి సంవత్సరం, వారి పెద్ద కుమార్తె హన్సికను బీ టెక్ ద్వితీయ సంవత్సరం చదివిస్తున్నారని, ఇద్దరికీ కాలేజీ ఫీజులు లేకున్నా కానీ హాస్టల్ ఫీజు, బుక్స్‌కు ఇబ్బంది పడుతున్నారని తెలిసి వారికి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండ రెడ్డి మాట్లాడుతూ.. జ్వలితకు చదువుపై ఉన్న ఆసక్తి చూసి ఎంతో సంతోషంగా ఉందని, ఆమె చదువుకు వారి పేదరికం ఏ రోజు కూడా ఇబ్బందిగా ఉండకూడదనే ఆలోచనతో తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి మేము ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే పేదవారికి విద్య, వైద్యం కొరకు సహాయం చేయడానికి మా నేస్తం ట్రస్ట్ ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు చింతా అంకిరెడ్డి, సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్, ట్రస్ట్ సభ్యులు కైపు మహేశ్వర రెడ్డి, కామిరెడ్డి వెంకట రామిరెడ్డి, సంకా సురేష్, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండా రెడ్డి, పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

సారపాక, ప్రభాతవార్త:

మండలంలోని సారపాక సాకేతపురి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో అష్టాదశ 18వ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఆదివారం దుర్గాదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి వివిధ రంగులు గాజులతో, పుష్పాలతో అలంకరించారు. సుమారుగా 40 మంది మాతలు ఈ పూజలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. పాకాల దుర్గాప్రసాద్, లక్ష్మి దపంతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, అనంతరం 25వ తేదీ బుధవారం జరిగే అమ్మవారు ఊరేగింపులో పాల్గొనే మహిళ ముత్తైదువలకు, అమ్మవారి పాదాల చెంత ఉంచి పూజ చేసిన పసుపు, కుంకుమ, గాజులు, చీరలు పంపిణీ చేశారు. సాకేతపురి వర్తక సంఘం, ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, ట్రెజరర్ గోపి కిషోర్, సభ్యులు గోవర్ధన్, కమల్ సాహు, సింగమనేని భాస్కర్, కైఫ్ అంకిరెడ్డి, తవిటిశెట్టి లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

ఏఎస్‌పీ, ఏపీఎస్‌పీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని సింగావరం గ్రామంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సొందిమల్లు దొర, నూప సీతయ్యల ఆధ్వర్యంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి ఆదివాసీ కొమరం స్ఫూర్తితో ఉద్యమించాలని, ఆదివాసీ హక్కులు చట్టాలు అమలుకు పోరాడాలని పిలుపునిచ్చారు. నూప చిట్టిబాబు, వక్క సర్వేశ్వరరావు, సొంది వెంకటేష్, కల్లూరి మురళి, రాము తదితరులు పాల్గొన్నారు.

# నేడు గార్లలో జాతీయజెండా ఆవిష్కరణ

**- దేశంలో ఎక్కడాలేని విధంగా దసరా రోజు జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీ**

**-జాతీయభావాన్ని, జాతిమత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటు సర్పంచ్ చేతుల మీదుగా త్రివర్ణపతాకావిష్కరణ**

*గార్ల, అక్టోబర్22 ప్రభాతవార్త:*

జాతీయ భావాన్ని, జాతిమత సమైక్యాన్ని దేశభక్తిని మననం చేసుకుంటు అందుకు చిహ్నంగా నేటి విజయదశమి పర్వదినాన మహబూబాబాద్ జిల్లా గార్లమండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సి లాల్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రతి యేటా గ్రామ పంచాయితీ సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుంది. ఒక్క యేడాది సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామ పంచాయితీల పాలన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జరపాలని నిర్ణయంతో దసరారోజు ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓగా పనిచేసిన ఏలూరి అనురాధ చేతుల మీదుగా ఆవిష్కరణ జరగడం కొత్తదనం సంతరించుకుంది. ప్రతియేటా ఆనవాయితీగా దసరా పర్వ ధినాన త్రివర్ణ పతాకం ఆవిష్కరణ ఆనవాయితీగా వస్తున్న తంతు అందుకుగాను స్థానిక మసీద్ సెంటర్లో పాలీష్ బండలతో పరిచిన జెండాగద్దె, జెండాకర్రను గ్రామపంచాయితీ సిబ్బంది సిల్వర్ రంగులు, రంగురంగుల పూలతో అలంకరించి సిద్ధం చేశారు. మన భారతదేశంలో ఎక్కడా లేని విధంగా నిజాం నవాబు కాలం నుంచి వస్తున్న ఈ ఆనవాయితీని నేటికి అమలుచేస్తు నాడు నవాబు కాలంలో నవాబు ఏవిధంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాడో అదేరీతిలో ఇప్పటికి గార్లలో నిర్వహిస్తున్నారు. దసరారోజు మూడురంగుల జె ండాను ఆవిష్కరించడానికి గల కారణాలు చరిత్ర వివరాల్లోకి వెళ్ళితే..... నిజాం కాలంలో శాంతిభద్రతల నిర్వహణకు ఇప్పుడున్న స్థానిక మసీద్ ప్రక్కన పోలీస్ఠాణాను ఏర్పాటు చేశారు. అప్పటికే ఠాణా వెనుక మైసమ్మ ప్రతిష్ఠజరిగి ఉండేను. ప్రతియేటా విజయదశమి రోజు పోలీస్ ఠాణాలో ఆయుధపూజలు ముగిసిన అనంతరం ఠాణావెనుక భాగాన ప్రతిష్ఠ జరిగిన మైసమ్మ వద్ద మేకపోతును బలిఇచ్చి ముస్లీం



సాంప్రదాయ ప్రకారం మసీదు ఎదురుగా ఏర్పాటుచేసిన గద్దెపై పచ్చజె ండాను నవాబు ఎగురవేసేవారు. అనంతరం సమీప తూర్పున గల తూర్పు ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన జమ్మిపూజకు వెళ్ళేవారు. అలా నవాబు కాలంలో జరిగే తంతు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ప్రజాపాలన ఏర్పడటం ఎన్నికలకు ప్రజలు సమాయత్తం కావడం నిజాం నవాబు కాలంనుంచి ఉన్న గార్ల పట్టణం మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా 1952 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ఉమ్మడి కమ్యునిస్టు పార్టి పేరు మినహా మాటేటి కిషన్‌రావు ఎన్నికకావడం జరిగింది. నాడు కాంగ్రేస్ పార్టి అభ్యర్ధులు నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. గార్లమసీదు సెంటర్లో జెండాగద్దె వద్ద పతాకాన్ని ఎగురవేసే విషయంలో కాంగ్రేస్, కమ్యూనిస్టుపార్టీల మద్య ఘర్షణలు జరిగాయి. ఇలాఅయితె ఎలా అని నాటి మున్సిపాలిటీ సభ్యులు సమావేశం జరిగి ఏపార్టిజెండా ఎగురవేసిన ఇబ్బందులు తలెత్తుతాయని ఒక నిర్ణయానికి వచ్చి ఆనవాయితీగా జెండా ఆవిష్కరణను వదిలివేయడం సరియైనది కాదు కావున అందరికి ఆమోద యోగ్యంగా మూడు రంగుల మనజాతీయ జెండాను దేశ భక్తికి చిహ్నంగా చైర్మన్ ఎగురవేయాలని నిర్ణయం చేసుకొని తీర్మాణం చేశారు. దీంతో 1958వ సంవత్సరంలో మొదటిసారిగా చైర్మన్ కిషన్‌రావు దసరా పండుగన త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. అప్పటినుండి అదే రీతిలో జరుగుతు మారుతున్న కాలానుగుణంగా వస్తున్న మార్పులతో గార్ల మున్సిపాలిటీ కాస్తా మేజర్ గ్రామపంచాయితీగా రూపుమారడం జరిగింది. అనాటి నవాబుల కాలనుంచి వస్తున్న జెండా ఆవిష్కరణ అనుసరిస్తున్న విధానాలు నేడు పంచాయితీ పాలనలో పంచాయితీపాలకులు అవలంబిస్తు మేజర్ పంచాయితీ ప్రధమపౌరుడు సర్పంచ్ కావున అదే ఆనవాయితీని ఎవరైతే సర్పంచ్‌గా ఎన్నిక కాబడుతారో అతనే జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది. 22న సోమవారం జరుపుకోబోయె విజయదశమి రోజు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరుగును. ఈవిధానం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం నుండి సర్పంచ్ బన్సిలాల్ జాతీయ పతాకాన్ని ప్రత్యేక పోలీస్ బందోబస్తు, మేళతాళాలు, డప్పుచప్పుల్లు, డీజే సౌండ్‌సిస్టం మద్య అన్ని పురవీధుల గుండా ప్రదర్శనలు చేస్తు టపాసు బాంబుల మోతలతో మసీదు సెంటర్ చేరుకుని అచట సిద్దంచేసిన గద్దెమీద త్రివర్ణపతాకాన్ని ఎగుర వేయనున్నారు. అచ్చటి నుండి తూర్పు అంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాల నడుమ జమ్మిపూజ నిర్వహించి, అచటి నుండి గ్రామశివారులలో పాలపిట్టను దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దేశంలో ఎక్కడాలేని ఈసందర్భాన్ని ప్రజలు విజయదశమి పర్వదినాన జరుపుకోవడాన్ని గార్లమండల ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు.

# పోయిరావమ్మ బతుకమ్మ...

**-ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

పోయిరావమ్మ బతుకమ్మ పోయిరావమ్మ.. అంటూ జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలనుఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లోమహిళలు పెద్దఎత్తున పాల్గొని బతుకమ్మ పాటలు పాడారు. బతుకమ్మ ప్రకృతి పండుగఅని, సంస్కృతిసాంప్రదా యాలకు బతుకమ్మ ప్రతీక. ప్రేమ, స్నేహం, బంధు త్వం, అప్యాయత, భక్తిభావనలుపండుగలో నిబిడీకృతమై ఉంటాయి. ప్రపంచంలో పూల పండుగ జరుపుకునే ఏకైక రాష్ట్రం తెలంగాణ. తీరొక పూలు బంతి, చామంతి, టేకు, తంగేడు, గునుగు తదితర పూలతో బతుకమ్మలను అందంగా చేర్చారు. మద్యలో గౌరమ్మను ఉంచారు. ఇంటి వద్దనే గౌరీపూజను కుటుంబ సమేతంగా నిర్వహించుకున్నారు. సాయంకాలం వేళ డప్పుచప్పుళ్ల నడుమ పట్టణంలోని ఎన్‌టిఆర్‌స్టేడియం, నిజాంచెరువు, పలు ఆలయాలకు బతుకమ్మలను తీసుకెళ్లారు. బతుకమ్మల చుట్టూచేరి కోలాటాలు ఆడారు. ఆడపడుచులు ఒక్కదగ్గర చేరి తమ కష్టసుఖాలను



ఒకరికొకరు చెప్పుకొని సంతోషపడ్డారు. అనంతరం బతుకమ్మలను తమ సమీపంలోని చెరువులు, కుంటలు, ఆలయూల్లో నిమజ్జనం చేశారు. తమవెంట తెచ్చుకున్న ప్రసాదాలను పంచుకొని ఒకరికిఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. సద్దుల బతుకమ్మ ఉత్సవాలతో మహబూబాబాద్ మొత్తంపండుగ వాతావరణం సంతరించుకుంది.

## మిరపకు గుబ్బ తెగులుతో రైతుగోస

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త*

ఎంతోకష్టపడి రైతులు మిర్చిపంటను చిన్నపిల్లాలాగా పెంచి కాపుకాసే సమయానికి గుబ్బరోగంతోరైతు గోసపడుతున్నారు. మిర్చిపంట వేస్తే అధిక లాభాలు గడించవచ్చనే ఉద్దేశ్యంతో ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి అప్పులు తెచ్చి మరి పంట సాగుచేస్తే వాటికి వచ్చే రోగాలతో రైతులు దిగాలు చెందుతున్నారు. అనుకున్నస్థాయికి మిరపచేను ఎదగకపోవడంతో ఎం చేయూలో దిక్కుతోచనిపరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాలు రైతులకు మేలు చేసేందుకు ఎటువంటి చర్యలుతీసుకోకపోవడంతో చేసేదేమి లేక రైతులు ఉసురుమంటున్నారు. దసరా పండుగ సందర్భంగా ఆనందోత్సవాల నడు మ గడుపాల్సిన రైతులు పంటకు సొకిన తెగులుతో అయోమయంలోపడ్డాడు. ఇప్పటికైనాప్రభుత్వాలు పంటనష్టపరిహారంఇప్పించాలని వేడుకుంటున్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## భక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ వేడుకలు



*మరిపెడ, అక్టోబర్22, ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతికి దర్పణంగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఎంగిలి పూలతో మొదలయి తొమ్మిదిరోజుల పాటు పూజలందుకున్న బతుకమ్మ సద్దుల బతుకమ్మతో ముగిసిపోతుంది. తీరొక్క పూలు, రోజొక్క పేరుతో తొమ్మిదిరోజుల పాటు నిర్వహించుకునే పండుగ ఆదివారంతో ముగిసింది. తీరొక్కపూలు తెచ్చి బతుకమ్మను పేర్చి గౌరీపూజ చేసి బతుకమ్మలతో ఆలయాలకు చేరుకున్నారు. చెరువులు, గ్రామ ప్రధాన కూడళ్లలో ఆటపాటలతో కొలిచారు. మహిళలు తలంటు స్నానాలు ఆచరించిఉపవాస దీక్షలతో అందమైన బతుకమ్మలను పేర్చి కుటుంబ సమేతంగా గౌరీ పూజలు ఆచరించారు. సాయంత్రం ఊరి చివరలో ఉన్న చెరువులు, కుంటలలో డప్పుచప్పుళ్ళతో కోలాటాల మద్య మహిళలు బతుకమ్మలను ఒక్కచోట చేర్చారు. అనంతరం వాటిచుట్టూ తిరుగుతూ ఆటపాటలతో ప్రజలను అలరించారు. ఆతర్వాత నిమజ్జనం చేసి తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను ఒకరికి ఒకరు పంచుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





*కురవి, అక్టోబర్22, ప్రభాతవార్త*

కురవి మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మద్యలో గౌరమ్మను ఉంచి అందంగాతయారు చేశారు. గౌరీపూజ చేసి బతుకమ్మలను మేళతాళాల నడుమ సమీపంలోని చెరువులు, కుంటలవద్దకు తీసుకెళ్లారు. బతుకమ్మల చుట్టూచేరి ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఏర్పాటు చేసిన డిజె చప్పుళ్లమద్య కోలాటాలు వేశారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసి మహిళలు ఒకరికిఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. తమవెంట తెచ్చిన తీర్థప్రసాదాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నంభాస్కర్, నాగిరెడ్డి, వీరభద్రం, నారాయణ రాజేంద్రకుమార్, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రావు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు మహర్ధశ



*డోర్నకల్, అక్టోబర్22, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ సిఎం కేసిఆర్ నాయకత్వంలోనే ముస్లిం, మైనార్టీలకు మహర్ధశ కలిగిందని మున్సిపల్‌చైర్మన్ వాంకుడోతు వీరన్న అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ. రెడ్యానాయక్‌తోనే డోర్నకల్‌లో అభివృద్ధి సాద్యం అన్నారు. మైనార్టీలకు కబరస్తాన్‌కు రూ.50లక్షలు కేటాయించారన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్‌కు అండగా ఉండిభారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కోటిలింగం, సురేందర్, సుల్తానా, శరత్, అశోక్, జనార్ధన్, అజీద్‌మియా, గౌస్‌పాషా, సలీంపాషా, రజాలీ, వాజీద్, జంబు, జావిద్, అఖిల్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్ యువజన విభాగం



నెల్లికుదురు, అక్టోబర్ 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత,సంక్షేమ పథకాల సృష్టికర్త,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ నెల 27న జిల్లా కేంద్రం మహబూబాద్‌కు విచ్చేస్తున్న క్రమంలో ప్రజలు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని మహబూబాద్ యువజన విభాగం డివిజన్ అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో యువజన విభాగం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసిఆర్ అందచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి చేరుతున్నాయన్నారు.రాబోవు ఎన్నికల్లో ప్రతి ఇంటినుండి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఉండనుందన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ విచ్చేస్తున్న సభకు భారీ సంఖ్యలో యువత తరలివచ్చి విజయవంతం చేయాలని,ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్‌ను, మానుకోట ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్‌ను చూడాలని నియోజకవర్గ ప్రజలు ఉవ్విల్లుగుతున్నారన్నారు. సంక్షేమపథకాలను, బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు వివరించడటంలో యువత ముందుండి ఓటర్లకు అవగాహణ కల్పిస్తూ గెలుపుకోసం ఆహర్నిశలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ మండల కార్యదర్శి నరికొండ మధూకర్‌రెడ్డి, మండల మీడియా ఇంచార్జీ ఎర్ర మహేష్, సోషల్ మీడియా ఇంచార్జీ మట్ట సురేష్‌రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు గూడె వీరన్న, ఎన్ అశ్విన్,ఎస్‌కె అర్జున్,కారం ప్రశాంత్, పొరెండ్ల గణేష్,కొత్తపల్లి సుమన్,వంగాల ఈశ్వర్, శ్రీకాంత్, మధూకర్, సాయి, ప్రవీణ్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అభ్యర్థుల అలస్యంతో పార్టీకి నష్టం : కాంగ్రెస్

నెల్లికుదురు,అక్టోబర్ 21, ప్రభాతవార్త



అధిష్టానం మానుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటన అలస్యం అవుతుండటంతో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాధం ఉందని,అదిష్టానం త్వరగా అభ్యర్థిని ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీ మేలు జరుగనుందని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల తో మాట్లాడుతూ...ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తిగా విశ్వాసం ఉండి ఆదరణ ఉందన్నారు.దగాకోరు బిఆర్ఎస్ ప్రభుత్వంను గద్దెదించడానికి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి సోనియమ్మ రుణం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో అభ్యర్థుల ఎంపికలో ఆలస్యం కావడంతో ప్రజల్లో విశ్వాసం కొల్పోయే ప్రమాధం ఉన్నందున అదిష్టానం వెంటనే అభ్యర్థులను ప్రకటించాలన్నారు. అభ్యర్థులు ఎవ్వరనేది ముఖ్యం కాదన్నారు.కాంగ్రెస్ గుర్తుపై పార్టీ ఎవ్వర్ని నిలబెడితే వారిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.పార్టీకి నష్టం కాకుండా చూసుకునే బాధ్యత పార్టీ పెద్దలపై ఉందన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

నెల్లికుదురు,అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు మండలంలోని అయా గ్రామాల్లోని ప్రజలు ఆదివారం సద్దుల మబతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.అయా గ్రామాల్లోని బతుకమ్మ ఘాట్‌ల వద్ద అయా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతి వెలుతుర్లలలో అంగరంగ వైభోవంగా మహిళలు,ఆట పాటలు, నృత్యాలు, డిజె సప్పుల్లతో ఘనంగా నిర్వహించారు.

**నర్సింహుపేటలో.....:** మండలంలోని పెద్దనాగారం, కొమ్ములవంచ, జయపురం, పడమటిగూడెం, నర్సింహులపేటతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకను పురష్కరించుకుని ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండ బతుకమ్మ ఘాట్‌లలో గ్రామపంచాతీల ఆధ్వర్యంలో ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు.

**ఇనుగుర్తిలో....:** మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను పురష్కరించుకుని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతుల మద్య మహిళలు ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.



# కాంగ్రెస్ గ్రామ కమిటీల ఏర్పాటు

నెల్లికుదురు, అక్టోబర్ 22, ప్రభాతవార్త



పార్టీ గెలుపులో గ్రామ కమిటీలు కీలక పాత్ర వహిస్తాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎన్ వెంకటేశ్వర్లు నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలకు సూచించారు.ఆదివారం మండల కేంద్రంలో మండలంలోని ఉమ్మడి ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన బడితండ, సొళ్ళతండ గ్రామాలతోపాటు నెల్లికుదురు నూతన పట్టణశాఖను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్‌గౌడ్ అధ్యక్షతన సంబంధిత గ్రామ కమిటీలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎన్ వెంకటేశ్వర్లులతో కలిసి నియామక పత్రాలను అందచేశారు. కాంగ్రెస్ పార్టీ నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులుగా రత్నపురం యాకయ్య,బడితండ గ్రామశాఖ అధ్యక్షులుగా బిలావత్ రాజేందర్,సొళ్ళతండ గ్రామశాఖ అధ్యక్షులుగా భూక్య రవిలతోపాటు అయా గ్రామాల్లో గ్రామస్థాయిలో కార్యవర్గానికి నియామక పత్రాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మొనేందర్,కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్,సీనియర్ నాయకులు నలుగు బ్రాహ్మయ్య,చిలకూర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటీసి గుగులోతు రవి,రంగస్వామి,శేరు వెంకటమల్లు,కోల యాకయ్య, ఆకుల కొంరెల్లి,వీరగాని ఉప్పలయ్య,మద్దెల దేవేందర్,మంచాల వెంకటేశ్వర్లు, ఆకుల నాగయ్య,ఎల్ల రాజులతోపాటు అయా గ్రామ కమిటీల సభ్యులు, అయా గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మండల యూత్ కార్యదర్శిగా కిరణ్

ఇనుగుర్తి,అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మల్లెపాక కిరణ్‌ను మండల యూత్ కార్యదర్శిగా నియామకం చేస్తు మండల యూత్ అధ్యక్షులు అనుమాండ్ల జగన్ నియామక పత్రం అందచేశారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ....నా నియామకానికి సహకరించిన జిల్లా,మండల నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్‌నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

ఇనుగుర్తి,అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని లాలు తండాకు చెందిన 30మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లీ సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాగ కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో వాంకుడోత్ శ్రీరామ్,వాంకుడోత్ శ్రీను,ఆర్మావత్ శ్రీను,జరుపుల విజయ్, భూక్య అశోక్,ధారావత్ భద్రు,వాంకుడోత్ లచ్చు, బిక్షపతి, నవీన్,వెంకన్న,శ్రీనులతోపాటు పలువురు ఉన్నారు.ఈ కార్యక్రమంలో లాలు తండ గ్రామపార్టీ అధ్యక్షులు లోకేష్,వర్కింగ్ అధ్యక్షులు జీవన్, ఉపాధ్యక్షులు వీరన్న, ఇనుగుర్తి గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దేవుల వెంకన్న, మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్,కార్యదర్శి భూక్య వెంకన్న, జరుకుల సీతారాం, మురళి,వెంకన్న,రమేష్,కోశియ,ధాన్య,హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా భూక్య సంగీత

నర్సింహులపేట,అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఇటీవల బిఆర్ఎస్ పార్టీని వీడి, బిజేపి తీర్థం పుచ్చుకున్న జడ్పిటీసి భూక్య సంగీతకు డోర్నకల్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పేరు ప్రకటించడంతో బిజేపి శ్రేణులు ఆదివారం మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిటీసి భూక్య సంగీత మాట్లాడుతూ...తనపై నమ్మకంతో డోర్నకల్ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించిన అధిష్టానంనకు,నన్ను బలాన్ని ఇస్తూ ముందుకు నడిపిస్తున్న డోర్నకల్ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు.

**బిజేపి అభ్యర్థి వివరాలు**

నియోజకవర్గం : డోర్నకల్
పేరు : భూక్య సంగీత
వయస్సు : 36
చదువు : బియస్సీ
సామాజిక వర్గం : ఎస్టీ(లంబాడ)

రాజకీయ అనుభవం : (1) 5 సంవత్సరాలు కుమ్మరికుంట్ల ఎంపిటీసిగా,ప్రస్తుతంతో 2 సార్లు జడ్పిటీసిగా పనిచేస్తుండటంతో పూర్తిస్థాయిలో రాజకీయంలో దాదాపు 15సంవత్సరాల అనుభవం.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







**గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండలంలో ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. గ్రామాలన్నీ బతుకమ్మ పాటలతో హోరెత్తిపోయాయి. తొమ్మిదిరోజుల పూల పండుగ ముగింపు సందర్భంగా ఆదివారం సాయంత్రం మహిళలు బతుకమ్మలతో ఘాట్‌ల వద్దకు తరలివెళ్లి అక్కడ ఆటపాటలతో బతుకమ్మ వేడుక జరుపుకొని వాగులు, చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి సాగనంపారు. దీంతో పూల పండుగ ముగిసింది. గూడూరు మండల కేంద్రంలో పాకాల వాగు వద్ద సర్పంచ్ రమేష్‌నాయక్‌తో పాటు పాలకవర్గ సభ్యులు బతుకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రారంభించగా రాత్రి 9 గంటల వరకు సంబురాలు కొనసాగాయి. ఉత్సవాల నిర్వహణకు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయగా మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా అక్కడి గ్రామపంచాయతిల పాలకవర్గాల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసారు. వేడుకల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఉత్తమ బతుకమ్మలకు నిర్వాహకులు బహుమతులు అందజేసారు.

## బిజెపి మహబూబాబాద్ అభ్యర్థిగా హుసేన్‌నాయక్



**మహబూబాబాద్: ప్రభాతవార్త ప్రతినిధి**

మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా జాటోతు హుసేన్‌నాయక్‌ను ఆ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న బిజెపి అభ్యర్థుల జాబితాను ఆ పార్టీ అధిష్టానం ఆదివారం సాయంత్రం విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా మహబూబాబాద్ అభ్యర్థిత్వం ముందు నుండి అనుకున్నట్లుగానే హుసేన్‌నాయక్‌కే దక్కింది. జిల్లాలోని గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామ శివారు తార్యతండాకు చెందిన హుసేన్‌నాయక్ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుండి కొనసాగుతుండగా పార్టీలో ఆయన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం హుసేన్‌నాయక్ బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇప్పటికే హుసేన్‌నాయక్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో రెండు మాసాలుగా గ్రామగ్రామాన తిరుగుతూ పార్టీ ప్రచారం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## బిఆర్ఎస్ అసమ్మతి నేతలు బిజెపిలోకే

**గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మహబూబాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి నేతలంతా బిజెపిలోకే చేరుతారని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. బిజెపి అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను ఆదివారం విడుదల చేసిన తర్వాత అదేరోజు సాయంత్రం గూడూరుకు చేరుకున్న హుసేన్‌నాయక్ తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. పార్టీ విధానాలు నచ్చక, ఎమ్మెల్యేతో విభేదిస్తు బిఆర్ఎస్‌ను వీడేందుకు సిద్ధంగా ఉన్న నాయకులు కాంగ్రెస్ గూటికి వెళుతున్నట్లు జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదన్నారు. ఆ పార్టీ గ్రాఫ్ పడిపోయిందని, ఆ పార్టీలో చేరేందుకు ఎవరు సిద్ధంగా లేరని హుసేన్‌నాయక్ అన్నారు. త్వరలో ఆ నేతలంతా బిజెపిలో చేరడం ఖాయమని అన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలి

**-ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ**

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా గత పదసంవత్సరాల నుంచి ఆరు లక్షల కోట్ల రూపాయలు అప్పుచేయడమే కాక ప్రజలపైన పెట్రోలు డీజిల్ టాక్సులు స్టాంపు డ్యూటీలు విపరీతంగా పెంచడం, భూముల విలువలుపెంచి రిజిస్ట్రేషన్ మద్యం ధరలు 300శాతం పెంచి ప్రజల నుంచి 18లక్షల కోట్లరూపాయలు వసూలు చేశారని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ఆరోపించారు. అక్కరకు రాణి ప్రాజెక్టులు నిర్మాణంచేస్తూ లక్షకోట్లరూపాయలు తన కుటుంబానికి బంధుమిత్రులకు పంచిపెట్టాడని, బీజేపీ ఆనాటి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్, కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనేక సందర్భాల్లో పత్రికాముఖంగా ఆరోపించారన్నారు. కేంద్ర నాయకులు ముఖ్యంగ్రా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ బహిరంగ సభలో ఆరోపించారన్నారు. నిష్ణాతులైన రిటైర్డు ఇంజనీర్లు అనేకమంది కాళేశ్వరం ప్రాజెక్టు నిరార్ధకమైనదని ప్రమాదకరమైందని, ప్రజల నెత్తిపై లక్షలకోట్ల రూపాయలు అప్పు మోపుతున్నాడని లెక్కలతో సహా చెప్పారన్నారు. ఇటీవల వరదలకు మేడిగడ్డ బ్యారేజీ ఏడుపంపులు మునిగిపోయాయని, ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోతున్నదని వార్తలు వెలువడుతున్నాయని, ఇంత ప్రమాదకరమైన నష్టదాయకమైన ప్రాజెక్టు నిర్మించి దాదాపు 25సంవత్సరాల పాటు ప్రతీ సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు ప్రజాధనం అప్పులకింద బ్యాంకులకు చెల్లించవలసిన దుర్మార్గపు ప్రాజెక్టు నిర్మాణానికి కారణమైన వ్యక్తుల కుటుంబాలపై వెంటనే సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించి తగిన విధంగా శిక్షించాలని ప్రధానమంత్రిని, అమిత్‌షాను, రాష్ట్రపతిని ఆయన కోరారు.

# ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మెంబర్ కొంకటి**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మెంబర్, రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మీ నారాయణ అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని కొంకటి లక్ష్మినారాయణ క్యాంప్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్ప సదావకాశాన్ని ఇచ్చారని, దానిని దళిత సమాజ చైతన్యం కోసం, వారి హక్కుల సాధన కోసం ఉపయోగిస్తానని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు కులపరమైన సమస్యతోపాటు సామాజిక పరమైన సమస్యల పరిష్కారంలో అండగా ఉంటానని అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, జాతీయ కార్యదర్శి



కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, వివిధ సంఘాల నాయకులు అడకపురం చంద్రమౌళి, ఇరుగురాల కృష్ణయ్య, ఆకునూరి బాలంకూస్ తదితరులున్నారు. అనంతరం ఇటీవల వాడక్టరేట్ పొందిన దుర్గం నర్సయ్య, బండారి కనకయ్యలను ఘనంగా సన్మానించారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## గంగారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ



**గంగారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

గంగారం మండలంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో చివరి రోజైన ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో సందడి చేసాయి. బతుకమ్మ ఘాట్ల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసారు. డిజె సౌండ్స్‌లో బతుకమ్మ పాటలకు అనుగుణంగా మహిళలు కోలాటాలు వేసి, నృత్యాలు చేసి ఆనందంగా వేడుక జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి సాగనంపారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**కేసముద్రం రూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని కల్వల గ్రామంలో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మద్యలోగౌరమ్మను ఉంచారు. గౌరీపూజ చేసిన అనంతరం సాయంకాల సమయంలో డప్పుచప్పుళ్లనడుమ సమీపంలోని చెరువువద్దకు బతుకమ్మలను చేర్చి పోయిరావమ్మ బతుకమ్మ పోయిరావమ్మఅంటూ కోలాటాలు, బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేసి తమవెంట తెచ్చి ప్రసాదాలను పంచుకొని ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

## సిఎం సభను విజయవంతం చేయాలి

**గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మానుకోటలో ఈ నెల 27న జరగనున్న సిఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్, పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డిలు కోరారు. గూడూరులో వారు ఆదివారం మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సిఎం సభకు లక్ష మందిని తరలించేందుకు అంచనా వేసుకోవడం జరుగుతున్నదని, కనీసం 60 వేల మందినైనా తరలించే ప్రయత్నం జరుగుతున్నదని, ఇందులో భాగంగా గూడూరు మండలం నుండి 10 వేల మందిని తరలించాలన్నారు. సిఎం ఖమ్మం బహిరంగ సభకు తీసిపోకుండా మానుకోట సభను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. దసరా పండుగ తెల్లవారి నుండే సిఎం సభకు సంబంధించి కార్యాచరణ రూపొందించుకొని జనాన్ని తరలించేందుకు ఆయా గ్రామాల నాయకులు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలకి దిశానిర్దేశం చేశారు ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెల్లం వెంకట్రావు గెలుపుకోసం ప్రతి కార్యకర్త శక్తి వంచనలేకుండా పని చేయాలని తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ వలనే జరిగింది ఆయన రూపొందించిన పథకాలు ప్రతి ఇంటికికి చేరాయి అని దానిని ప్రజలకి గుర్తు చేస్త ప్రతిఒక్కరికి వివ రించాలని అన్నారు అలాగే బిఆర్ఎస్ మ్యా నిఫ్యెస్టోల్లో లేని పథకాలు అమలు చేసింది అనేది తెలియచేప్పాలన్నారు అధికారంలో ఉన్నా రాష్ట్రాల్లో అమలు చేయని కాంగ్రెస్ ఇక్కడ పథకాలు అమలు చేస్తా అని మాయమాటలు చెబుతు న్నారు అని అలాంటివి నమ్మి మోస పోవద్దు అన్నారు రైతులకి అక్కున చేర్చుకోని నిరంతర కరెంట్‌తోపాటు రైతుబంధు,రైతుభీమ వంటి పథకాలతో ఇంటి ఇంటికి నీరు అందించిన విషయం గుర్తుంచుకోవాలి అని గ్రామ పంచా యతీలో పెంపుతో గ్రామాల అభివృద్ధి జరిగింది అన్నారు అనంతరం ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణబాబు మాట్లా డుతూ క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ జిల్లా పగ్గాలు అందించింది అని దానిని నిబెట్టు కునేందుకు నాతోపాటు బిఆర్ఎస్ శ్రేణులు అంతా కృషి చేయాలని ఇటు భద్రాచలం, అటు ములుగులో ఇద్దరు అభ్యర్థులని గెలిపించి కేసిఆర్‌కి కానుకగా అందించాలని దానికోసం ఇప్పటి నుండే ప్రతిఒక్కరు శక్తివంచన లుకుండా పనిచేసి వారిని ఎమ్మెల్యే లుగా చూడా లన్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ కేసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకి వివరించి బుతలె వల్‌లో కమిటీ సభ్యులు ఇప్పటినుంచే కష్టపని పనిచేయాలని నన్ను గెలిపిస్తే నియోజక వర్గానికి అభివృద్ధి అంటే చూపిస్తాను అని ఇక్కడ గెలుపు కేసిఆర్ కానుకగా అందించి నిధులు తెచ్చి అభివృద్ధి చేసు కుందాం అని కాంగ్రెస్ సాధ్యం కాని హామీలు ఇచ్చి లబ్ది పొందాలని చూస్తు న్నారు. ఈకార్య క్రమంలో మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, కార్యదర్శి పిలా రిశెట్టి మురళి, వల్లా బుచ్చయ్య, మానె రామకృష్ణ,గోదవర్తి నర్సింహా మూర్తి, చిడెం రవి కుమార్,తుర్స సూరిబాబు, పూజారి ఆదిలక్ష్మీ, పూనెం శ్రీదేవి,గోర్ల శ్రీను, ముదుంబా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







# కమలం ఫస్ట్ లిస్టు రిలీజ్

**మొదటి పేజీ తరువాయి :**

ఉండగా మొదటి విడుతలోనే 9 నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించగా పరకాల, నర్సంపేట, ములుగు మూడు నియోజకవర్గాలను పెండింగ్‌లో పెట్టింది. చారిత్రాత్మకమైన ఒరుగల్లు నగరంలో వరంగల్ పశ్చిమ సీటును హన్మకొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు రావు పద్మకు కేటాయించారు. అలాగే తూర్పు నియోజకవర్గ సీటును ఎర్రబెల్లి ప్రదీప్‌రావును ఖరారు చేసింది. కాగా మొదటి విడుతలో బిజెపి అదిష్టానం ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో బీసీలకు మొండి చేయి చూపించడంలో జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో తనకే టికెట్ వస్తుందని భావించిన బిజెపి బీసీ నేతలు నిరుత్సాహంలో ఉన్నారు. కాగా ఖారారైన అభ్యర్థుల అను చరులు ఆయా నియోజక వర్గాల్లో సీట్లు పంచి బాణా సంచా కల్చి సంబ రాలు జరుపుకున్నారు. జిల్లా లోని ఎస్సీ, ఎస్టీ రిజర్వ్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా ఎస్టీ రిజర్వేషన్ అయిన ములుగు మాత్రం పెండింగ్‌లో ఉంచింది. వర్ధన్న పేటకు కొండేటి శ్రీధర్(ఎస్సీ), స్టేషన్ ఘన్‌పూర్ కుండె విజయరామారావు (ఎస్సీ), మహబూ బాబాద్ జాటోతు హుస్సేన్ నాయక్ (ఎస్టీ), డోర్నకల్ భూక్య సంగీత(ఎస్టీ), పాలకుర్తి లేగ రామ్మో హన్‌రెడ్డి (ఓసీ), భూపాలపల్లి చందు పట్ల కీర్తిరెడ్డి(ఓసీ), జనగామ ఆరుట్ల దశమంత రెడ్డి(ఓసీ), తూర్పు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు(ఓసీ), వరంగల్ పశ్చిమ రావు పద్మ(ఓసీ)లకు అదిష్ఠానం అవ కాశం కల్పించారు. మిగిలిన నర్సంపేట పరకాలలో బీసీ అభ్యర్థులను బీసీ అభ్యర్థులను ప్రకటించాలనే యోచ నలో అదిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. ములుగు నియోజక వర్గం ఎస్టీకి రిజర్వ్ కాగా పోటీ ఎక్కువగా ఉండటంతో పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది. కాగా బీసీలకు అత్యధిక సీట్లు కేటాయి స్తామని బీసీనే ముఖ్యమంత్రి చేస్తామనే నినాదంతో ముందుకు వెళ్లాలని యోచిస్తున్నా బిజెపి అదిష్టానం ఒరుగల్లు ఉమ్మడి జిల్లాకు టిక్కెట్లు కేటాయింపుల్లో ఐదుగురు ఓసీలకే పెద్దపీట వేయడం పట్ల బీసీ అగ్రనేతలు అసంతృప్తితో రగులుతున్నారు.



# పోయిరా బతుకమ్మ, పోయిరావమ్మ...

**-అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు**
**-మహిళలతో నిండిన మైదానాలు**
**-పండుగ కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

*భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త*

పూల పూల పండుగ పెద్ద బతుకమ్మ చివరి రోజు మహిళా లోకం ఘనంగా నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించిన మహిళాలోకం సద్దుల బతుకమ్మ రోజు ఆదివారం కావటంతో పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ బతుకమ్మను అత్యంత వైభవంగా బతుకమ్మలను రోజంతా ఉపవాసంతో పేర్చి సద్దుల బతుకమ్మను గంగమ్మ చెంతకు తరలించటం జరిగింది. పలు రకాలకు చెందిన బంతి, చేమంతి, తంగేడు,





గుమ్మిడి పూలతో పాటు ఆకులతో తయారు చేసిన బతుకమ్మలను మహిళలు, యువతులు అత్యంత భక్తి శ్రద్ధలతో తయారు చేసి ఆదివారం సాయంత్రం బ్యాండు మేళాలతో ఒకచోటికి చేర్చి ఆటపాటలతో అలరించారు. భూపాలపల్లి పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలోని 30 డివిజన్ల పరిధిలో మహిళలు ఆడుకునేందుకు మున్సిపాలిటి పాలక వర్గం పలు ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్, సుభాస్ కాలనీ, బిఆర్ అంబేద్కర్ స్టేడియం, మిలినియం క్వార్టర్స్, 8 ఇంక్లయిన్ కాలనీ, రామప్పకాలనీల వద్ద గల ఏర్పాటు చేసిన ప్రాంగణాలలో సద్దుల బతుకమ్మను నిర్వహించుటకు మున్సిపాలిటి , సింగరేణి యాజమాన్యం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. పట్టణంలోని పలు కాలనీలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాత కూరగాయల మార్కెట్‌తో పాటు సింగరేణి ఏర్పాటు చేసిన పలు ప్రాంతాల్లో అధిక సంఖ్యలో హాజరై సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా





జరుపుకున్నారు. ప్రధాన రోడ్డుపై రాకపోకలకు ఎటువంటి అటంకం కలగకుండా సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తగు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పట్టణంలోని ప్రధాన రోడ్డులోని కూడల్ల వద్ద బతుకమ్మను పేర్చటం కోసం అవసరమయ్యే పూలు, పండ్లు ఇతర సామాగ్రిని విక్రయాలు చేపట్టగా ఆదివారం ఆయా ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. కేసిఆర్ చేతిలో బంది అయిన బతుకమ్మ కాదు సంక్షేమ బతుకమ్మ కావాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షుడు అప్పం కిషన్ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ పేర్చారు. పట్టణంలో బతుక మ్మలను ఆడుకు నేందుకు మహిళలు, యువ తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. పట్టణంలో ఎక్కడ చూసినా బతు కమ్మలతో కిటకిట లాడింది.





# ఆయుధ పూజ చేసిన ఎస్పీ

*భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఎస్పీ కిరణ్ ఖరే దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు దుష్టశిక్షణ శిష్ట రక్షణకు కట్టుబడి ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా వ్యవహరించాలని, రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలాన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా ప్రజలకు, పోలీసులకు దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డీఎస్పీ రాములు, భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ శివ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

**జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**

**క్రికెట్ ఆడిన ఎస్పీ, ఓఎస్‌డి, డీఎస్పీ**

*ములుగు, అక్టోబర్ 22, ప్రభాతవార్త :*

క్రీడలతో మానసికోల్లాసం కలుగు తుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. పోలీసులు అమర వీరుల దినో త్సవం పురస్కరించుకొని జాకారం లోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ మైదానంలో జిల్లా లోని పోలీస్ అధికారులతో కలిసి క్రికెట్ ఆడారు. ఎస్పీ తో పాటు ఓఎస్‌డి, డిఎస్‌పిలు క్రికెట్ ఆడి పోలీస్ సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి





దోహదపడటమే కాక శారీరక ఒత్తిడిని తగ్గిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఓఎస్‌డి అశోక్ కుమార్, డీఎస్పీ ఎన్. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.